ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9  సంచిక : 122  పేజీలు :8  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : కాకినాడ  బుధవారం 7 జనవరి 2026  వెల : 1/-రూ ॥

VOLUME :9  ISSUE : 122  PAGES :8  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : KAKINADA  WED 7 JANUARY 2026  PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి

- సీఎం అధ్యక్షతన పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశం
- అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం
- టీమ్ వర్క్ తోనే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని వెల్లడి
- ఇకమీదట కూడా అదే జోరు కొనసాగించాలని సూచన



పెన్ పవర్ డెస్క్:2025లో సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేసి ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. టీమ్ వర్క్‌తో పనిచేయడం వల్లే గతేడాది ఉత్తమ ఫలితాలు సాధించామని, ఇదే జోరును రానున్న కాలంలోనూ కొనసాగించాలని మంత్రులకు, అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా పెట్టుబడుల ప్రవాహం మన రాష్ట్రం వైపే ఉండాలని అన్నారు. మంగళవారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 14వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.19,391 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.సమావేశం ప్రారంభంలో మంత్రులు, అధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, “2025లో అందరం కలిసికట్టుగా పనిచేయడం వల్లే రాష్ట్రానికి తిరిగి బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న ప్రతిష్టను పునరుద్ధరించి, గూగుల్, టాటా, జిందాల్, అదానీ, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి,“ అని స్పష్టం చేశారు.

**పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. “సూర్యలంక అత్యంత సురక్షితమైన బీచ్. దాని అభివృద్ధికి ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి. 15 కిలోమీటర్ల మేర కాలుష్య రహిత బీచ్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసి, రిసార్ట్స్‌కు బ్రాండింగ్ కల్పించాలి. మాల్దీవుల తరహాలో సూళ్లూరుపేట సమీపంలోని చిన్న చిన్న ద్వీపాలను ‘ఐల్యాండ్ టూరిజం‘గా

వివరాలు 2లో..



## ఏపీలో 14 కొత్త ప్రాజెక్టులు ఇవే... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎస్ఐపీబీ

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 14వ ఎస్ఐపీబీ సమావేశం
- రాష్ట్రంలో రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు ఆమోదం
- కొత్త పరిశ్రమల ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు
- ఇంధనం, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశంలో భారీ పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో మొత్తం రూ.19,391 కోట్ల విలువైన 14 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీటి ద్వారా రాష్ట్రంలో 11,753 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

**ఆమోదించిన పెట్టుబడులు, ఉద్యోగాల వివరాలివే...**

ఆర్ఞ కోస్టల్ రిసార్ట్స్-బాపట్ల జిల్లా-రూ. 187.58 కోట్లు-250 ఉద్యోగాలు

సైవెన్, యూనిఫై కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 183.87 కోట్లు-196 ఉద్యోగాలు

శుభం, ఇంద్రనీర్ కన్సార్షియం-బాపట్ల జిల్లా-రూ. 64.44 కోట్లు-100 ఉద్యోగాలు

ఇస్కాన్-సత్యసాయి జిల్లా- రూ. 425.20 కోట్లు-1035 ఉద్యోగాలు

సంఘం మిల్క్ ప్రొడ్యూసర్స్-అనంతపురం జిల్లా -రూ. 200.82 కోట్లు-245 ఉద్యోగాలు

నవ ఫుడ్ సెంటర్-తిరుపతి జిల్లా- రూ. 44.42 కోట్లు-500 ఉద్యోగాలు

వివరాలు 2లో..

## కాశీ ఎక్స్‌ప్రెస్ కు బాంబు బెదిరింపు



- గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి ప్రయాణిస్తున్న రైలుకు బాంబు బెదిరింపు
- ‘మౌ‘ స్టేషన్‌లో రైలును నిలిపి తనిఖీలు నిర్వహించిన అధికారులు
- ఎలాంటి అనుమానిత వస్తువులు లభ్యం కాలేదని వెల్లడి

వివరాలు 2లో..

## వెనెజువెలా సంక్షోభం... భారత్‌కు మేలు చేస్తుందంటున్న నిపుణులు!

- వెనెజువెలా సంక్షోభంతో భారత్ ఆయిల్ బిల్లుపై తక్షణ ప్రభావం ఉండదన్న నిపుణులు
- ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సరఫరాలు మిగులు స్థాయిలో ఉన్నాయని వెల్లడి
- ఇతర దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి భారత్‌కు తక్కువ ధరకే చమురు
- అమెరికా జోక్యంతో భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనా

వివరాలు 2లో..




## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య

- సుబ్బరాయసాగర్ ప్రాజెక్టుకు నీరు ఎప్పుడో రావాల్సిందన్న జేసీ
- వైసీపీ పాలకులు గేట్లు కనీసం గ్రీజు కూడా పూయలేదని మండిపాటు
- పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడకు వెళ్లారని ప్రశ్న



పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లాలో సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి నీటి విడుదలలో ఆలస్యం జరిగిందని, అది గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే అని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. అనంతపురంలోని లక్ష్మీనగర్‌లో తన ఇంట్లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో..

## మదురో లాగే ప్రధాని మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా?



- పృథ్వీరాజ్ చవాన్ వ్యాఖ్యలపై నెటిజన్లు ఆగ్రహం
- వెనెజువెలా సంక్షోభంపై మోదీ మౌనంగా ఉన్నారని ఆరోపణ
- మదురోను కిడ్నాప్ చేసినట్లుగా, మరే దేశాధినేతకైనా ఇలా జరగవచ్చని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:వెనెజువెలాలో నికోలస్ మదురోకు జరిగినట్లుగా భారతదేశంలో కూడా జరుగుతుందా? అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మన ప్రధానమంత్రిని కూడా కిడ్నాప్ చేస్తారా? అని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పృథ్వీరాజ్ చవాన్ ప్రశ్నించారు. ఆయన చేసిన

వివరాలు 2లో..

## కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్... ఇంకా అదుపులోకి రాని మంటలు

- కోనసీమ జిల్లా ఇరుసుమండలో ఓఎన్‌జీసీ బావి బ్లోఅవుట్
- రెండో రోజూ అదుపులోకి రాని మంటలు
- భద్రతా చర్యల్లో భాగంగా 500 కుటుంబాల తరలింపు
- సీఎం, డిప్యూటీ సీఎం పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపిన ఎంపీ

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలోని ఓఎన్‌జీసీ బావిలో చెలరేగిన మంటలు రెం డో రోజు కూడా అదుపులోకి రాలేదు. సోమవారం మధ్యాహ్నం మోరి-5 బావిలో

## భారీ భూకంపానికి చిగురుటాకులా వణికిన జపాన్?

- రిక్టర్ స్కేలుపై 6.2 పాయింట్ల తీవ్రత నమోదు
- ఊగిపోయిన భవనాలు, మెట్రో రైల్ స్టేషన్లు
- ప్రాణనష్టం జరగలేదని అధికారుల వెల్లడి



పెన్ పవర్ డెస్క్:జపాన్ లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.2 గా నమోదైంది. మంగళవారం ఉదయం పదిన్నర గంటల ప్రాంతంలో ఒక్కసారిగా భూమి కంపించింది. చుగోకు రీజియన్ లోని షిమానే ప్రిఫెక్చర్ లో భూకంప ప్రభావం ఎక్కువగా ఉందని అధికారులు తెలిపారు. భూ ప్రకంపనలు తీవ్రంగా

వివరాలు 2లో..

## భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే: వైసీపీకి పీవీఎన్ మాధవ్ కౌంటర్

- భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమిదేనన్న పీవీఎన్ మాధవ్
- వైసీపీ హయాంలో రాష్ట్రంలో అరాచకం సృష్టించారని విమర్శ
- కుప్పం వరకు హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు వేగవంతం చేస్తామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఘనత తమదేనంటూ వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తీవ్రంగా ఖండించారు. ఆ ఎయిర్‌పోర్ట్ ఘనత నూటికి నూరు శాతం కూటమి ప్రభుత్వానిదేనని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆయన మంగళవారం విశాఖపట్నంలో స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాన్ని సృష్టించి, సంపదను నాశనం చేసిందని మాధవ్ ఆరోపించారు. ఇప్పుడు అన్నీ తామే చేశామని చెప్పుకోవడం

వివరాలు 2లో..

## కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత.. ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారా?

- 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై నెలకొన్న గందరగోళం
- ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో తేదీ మార్పుపై చర్చ
- గతంలోనూ వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు
- తుది నిర్ణయం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీదేనని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అయితే 2026లో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ మారుతుందా? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టవచ్చని కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదు**

బడ్జెట్‌ను వారాంతంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. 2025లో బడ్జెట్‌ను శనివారం నాడు ప్రవేశపెట్టారు.

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# వెనెజువలా దేశ ఉత్థానపతనాలు

దక్షిణ అమెరికా ఉత్తర సముద్ర తీరాన ఉన్న "వెనెజువెలా బోలివారియా గణతంత్ర" దేశం ఉనికి, స్వేచ్ఛ నేడు ప్రమాదంలో పడింది. అమెరికా దురహంకారానికి, దురాక్రమణ కోరల్లో చిక్కి విలవిల్లాడుతుంది. ఏడు యుద్ధాలు ఆపానని ప్రకటించుకున్న ట్రంప్ ప్రభుత్వం నోబెల్ శాంతి బహుమతిని కోరుకుంటూనే ఏడు దేశాలపై బాంబుల వర్షం కురిపించారు. ఇప్పటి వరకు శాంతి మంత్రం జనించిన ట్రంప్ నేడు ప్రపంచ అశాంతికి ఆజ్యం పోస్తున్నాడు. సహజ వనరులు అధికంగా ఉన్న చిన్న దేశాలను ఆంక్షల కౌగిలిలో బంధించి ఊపిరి తీసినంత పని చేస్తున్నారు. వెనెజువెలా వద్ద ఉన్న పుష్కల చమురు నిల్వలపై దొంగ కన్నేసిన ట్రంప్ ఏకంగా ఆ దేశ అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించి, సులభంగా ఆ దేశాన్ని దురాక్రమణ చీకట్లలోకి నెట్టేసి, అంతర్జాతీయ చట్టాల కట్టుబాట్లను తుంగలో తొక్కి, ఆ దేశ సార్వభౌమత్వాన్ని కబళించే అన్యాయానికి ఒడిగడుతూ, ఆయన్ను అమెరికా కోర్టులో ప్రవేశ పడుతున్నాడు. ఈ దురాక్రమణలో అమెరికా సైన్యం చేసిన దాడిలో వెనెజువెలా సైనికులు, పౌర సమాజం కూడా మరణించ వచ్చని అంచనా వేస్తున్నారు. విశ్వశాంతికి ఊపిరిలూదే దేశమే శాంతి దీపాన్ని ఆర్పటానికి ప్రత్యక్ష చర్యలకు పూనుకున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, మానవ వలసలు లాంటి కారణాలను చూపి, తెర వెనుక చమురు దోచుకునే దుర్బుద్ధిని బయట పెట్టారు.

వెనెజువెలా చరిత్ర గమనం:

కారకస్ రాజధానిగా స్పానిష్ భాష మాట్లాడే వెనుజువెలా 1999 నుంచి ఫెడరల్ అధ్యక్ష తరహా రాజ్యాంగం పునాదిగా నడుస్తున్నది. 3.2 కోట్ల జనాభా కలిగిన వెనెజువెలా దేశానికి సరిహద్దుల్లో కొలంబియా, బ్రెజిల్, గయానా, ట్రినిడాడ్-టొబాగో దేశాలు ఉన్నాయి. జీవవైవిధ్యంలో 7వ దేశంగా పేరొందిన వెనెజువెలా దేశం అతి పెద్ద చమురు నిల్వలు ఉన్న దేశంగా పేరు తెచ్చుకుంది. అత్యంత ఎత్తైన ఏంజెల్స్ జలపాతం కలిగిన వెనుదువెలా 1522లో స్పెయిన్ కాలనీ రాజ్యంగా ఉండేది. 1811 ముందు ఫ్రెచ్ అమెరికన్ కాలనీగా ఉన్న దేశం ఆ తర్వాత "ఫస్ట్ రిపబ్లిక్ ఆఫ్ వెనెజువెలా"గా ప్రకటించబడింది. అయినప్పటికీ "ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ కొలంబియా"లో శాఖగా ఉండేది. 1830లో స్వతంత్ర దేశంగా అవతరించి, 20వ శతాబ్దం సగం వరకు (1958) వెనెజువెలాలో రాజకీయ అల్లర్లు, నియంతృత్వ ధోరిణి లాంటి సమస్యలతో సతమతం అయ్యింది. 1958 నుంచి ప్రజాస్వామ్య ప్రభుత్వ పాలన కొనసాగడం, 1990ల్లో తీవ్రమైన ఆర్థిక సంక్షోభాలు, 1989లో కరకాజో తిరుగుబాటు, 1992లో రెండు పర్యాయాలు తిరుగుబాట్లు, 1993లో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం చేశాడనే కారణంగా నాటి అధ్యక్షుడు "కార్లోస్ అండ్రస్ పెరెజ్" ప్రభుత్వం పతనం అయ్యింది.

వెనెజువెలా ఉత్థానపతనాలు:

1998లో కొత్త రాజ్యాంగంతో ఎన్నికలు నిర్వహించి "బొలివేరియన్ రిపబ్లిక్ ఆఫ్ వెనెజువెలా"గా అవతరించింది. "ఫెడరల్ ప్రెసిడెంషియల్ రిపబ్లిక్"గా కొనసాగుతున్న వెనెజువెలాలో 23 రాష్ట్రాలు ఉన్నాయి. 20వ శతాబ్దంలో చమురు నిక్షేపాలు కనుగొన్న తర్వాత వెనెజువెలా సంపన్న దేశంగా అవతరించడం ప్రారంభమైంది. చమురు నిల్వలతో పాటు వ్యవసాయ ఉత్పత్తులు తోడయ్యాయి. 1970ల్లో ఆకస్మికంగా చమురు ధరలు నాలుగు రెట్లు పెరగడంతో వెనెజువెలా ఆర్థిక పరిస్థితి ఊహకు అందనంతగా పెరిగిపోయింది. దీనితో ప్రభుత్వంలో అవినీతి, దుర్వినియోగం పెరగడంతో పతనం ప్రారంభమైంది. 1980ల్లో చమురు ధరలు క్షీణించడం, ఆర్థిక సంక్షోభం, ఉత్పత్తి తగ్గడం, ఔషధాల కొరత, మౌళిక వనరుల కొరత, ద్రవ్యోల్బణ చిక్కులు, పేదరికం, కరువుకాటకాలు, ఆర్థిక అసమానతలు, వ్యాధుల వ్యాప్తి, శిశు మరణాలు, పోషకాహారలోపం, నేరాలు, అతిగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లాంటి సమస్యలతో వెనెజువెలా నేడు అయోమయ దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. వీటికి తోడుగా అమెరికా ఆంక్షల బంధంలో చిక్కిన వెనెజువెలా మరింత దిగజారింది. 2021లో నికొలస్ మదురో అధ్యక్షుడిగా ఎన్నికై నియంతృత్వ ఏకపక్ష పాలన కొనసాగించడంతో వెనెజువెలా పరిస్థితి పెనంలోంచి పొయ్యిలో పడినట్లు అయ్యింది.

"పెట్రోస్టేట్" లేదా "డచ్ వ్యాధి" దుస్థితిలోకి వెనెజువెలా:

ఒకప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద చమురు నిల్వలకు చిరునామాగా నిలిచిన వెనుజువెలా నేడు "పెట్రోస్టేట్"గా మారడం విచారకరం, స్వయం కృతాపరాదం. లాటిన్ అమెరికా ప్రాంతంలో అత్యంత సంపన్న దేశంగా ఉన్న వెనెజువెలా పేలవమైన పాలన, రాజకీయ వినాశనంతో ప్రమాదకర దుస్థితికి చేరింది. వెనెజువెలా ప్రభుత్వం పూర్తిగా చమురు ఎగుమతులపై ఆధారపడడం, కొందరి చేతుల్లోనే పాలన కేంద్రీకృతం కావడం, బలహీన రాజకీయ వ్యవస్థల్లో జవాబుదారీతనం కొరవడడం, అవినీతి ఆకాశాన్ని ముద్దాడడం లాంటి కారణాలతో ప్రెట్రోస్టేట్ ఊబిలోకి నెల్లబడింది. పెట్రోస్టేట్ వర్గ దేశాల జాబితాలో వెనుజువెలాతో పాటు కామెరూన్, ఇండోనేషియా, ఇరాన్, లిబియా, మెక్సికో, నైజీరియా, ఖతార్, రష్యా, సౌథీ అరేబియా, యూఏఈ లాంటి పలు దేశాలు చేరాయి. పెట్రోస్టేట్ దేశాలను ఆర్థికవేత్తలు "డచ్ వ్యాధి" దేశాలుగా అభివర్ణించబడ్డాయి. గత రెండు దశాబ్దాలుగా వెనెజువెలా నుంచి దాదాపు 7.9 మిలియన్ల ప్రజలు మరో మార్గం దొరక్క దేశం వదిలి ఇరుగుపొరుగు దేశాలకు వలసలు వెళ్లడం జరిగింది.

వెనెజువెలా చముర నిల్వలను కొల్లగొట్టాలనే దురుద్దేశంతో నేడు అమెరికా దురాక్రమణ నాటకానికి తెర తీసింది. ఇదే దండయాత్రను మెక్సికో, క్యూబా, కొలంబియా లాంటి దేశాల పైన కూడా జరుపుతామని అమెరికా హెచ్చరికలు చేస్తున్నది. ప్రపంచ శాంతికి అశనిపాతంగా మారుతున్న అమెరికన్ ట్రంప్ పెత్తందారీతనాన్ని ప్రపంచ దేశాలు ముక్క కంఠంతో వ్యతిరేకించి అగ్ర రాజ్య ఒంటెత్తు పొకడలకు ముక్కుతాడు వేసి, ప్రపంచ దేశాల్లో శాంతి పతాకాలను ఎగురవేయాలని కోరుకుందాం.

# 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి

- మొదటి పేజి తరువాయి

తీర్చిదిద్దాలి. పాపికొండలు-పోలవరం, కోనసీమ, పులికాట్, విశాఖ క్లస్టర్లను పర్యాటకంగా అభివృద్ధి చేయాలి. 2000 ఏళ్ల చరిత్ర ఉన్న తిమ్మమ్మ మర్రిమానుకు గూగుల్ మ్యాపింగ్ చేయించి ప్రపంచానికి పరిచయం చేయాలి. ఆవకాయ్, ఫ్లెమింగో, గండికోట వంటి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి" అని అధికారులకు సూచించారు.

**రైతులకు మేలు చేసే ఫుడ్ ప్రాసెసింగ్**

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీ ఛాంపియన్‌గా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. "తిరుపతి ప్రాంతానికి మరిన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. రైతులు పండించిన ఉద్యాన పంటలకు విలువ జోడింపు (వాల్యూ అడిషన్) జరిగితేనే వారికి గరిష్ట ప్రయోజనం దక్కుతుంది. భవిష్యత్తులో పెరగనున్న ఉద్యాన ఉత్పత్తులకు అనుగుణంగా ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలి," అని వివరించారు. ఈ సందర్భంగా పాలసీల అమలులో ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు 'ఏపీ ఐటీ ఇన్ఫ్రా కనెక్ట్' పోర్టల్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వెనెజువెలా సంక్షోభం... భారత్‌కు మేలు చేస్తుందంటున్న నిపుణులు!

అమెరికా, వెనెజువెలా మధ్య కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంపై తక్షణ ప్రభావం చూపబోవని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశ చమురు దిగుమతి వ్యయం పెరిగే అవకాశం లేదని మంగళవారం విడుదలైన ఒక నివేదిక స్పష్టం చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు సరఫరా అవసరానికి మించి (గ్లట్ మోడ్) ఉండటం, అంతర్జాతీయ ఉత్పత్తిలో వెనెజువెలా వాటా కేవలం 1 శాతం మాత్రమే కావడం ఇందుకు ప్రధాన కారణాలు. అందువల్ల, వెనెజువెలాలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నా, భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నివేదిక భరోసా ఇచ్చింది.వెనెజువెలాలో నిరూపితమైన చమురు నిల్వలు చాలా ఎక్కువని, ప్రపంచ మొత్తం నిల్వల్లో దాదాపు 19.4 శాతం అక్కడే ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక పేర్కొంది. ఈ భారీ నిల్వలను వెలికితీసి, సరఫరా పెంచేందుకు అమెరికా కంపెనీలు రంగంలోకి దిగవచ్చన్న మార్కెట్ అంచనాలతో ఇప్పటికే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం భారత్‌కు మేలు చేసే అంశమని విశ్లేషకులు భావిస్తున్నారు."ప్రస్తుత ప్రపంచ సరఫరా పరిస్థితులు, మిగులు నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే, సమీప భవిష్యత్తులో భారత్ ఆయిల్ దిగుమతి బిల్లు పెరిగే ప్రమాదం కనిపించడం లేదు" అని నివేదికలో స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా కంపెనీలు వెనెజువెలాలో ఉత్పత్తిని పెంచితే, అంతర్జాతీయంగా ధరలు మరింత తగ్గి, భారత్ సహా అన్ని దేశాలకూ లబ్ధి చేకూరుతుందని మరో నివేదికలో విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

**భారత్-వెనెజువెలా వాణిజ్య సంబంధాలు**

భారత్, వెనెజువెలా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 1.9 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో భారత్ నుంచి ఎగుమతులు 217 మిలియన్ డాలర్లు కాగా, దిగుమతులు 1.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ దిగుమతుల్లో పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) వాటానే అత్యధికం. "భారత్ దిగుమతి చేసుకుంటున్న దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి వస్తున్న ముడి చమురు యూనిట్ విలువ తక్కువగా ఉంది. ఇది మన దిగుమతి ఖర్చులను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది" అని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థికవేత్త దీపాన్విత మజుందార్ వివరించారు.

అయితే, గత ఐదేళ్లుగా వెనెజువెలాకు భారత ఎగుమతులు సగటున ఏటా 8.8 శాతం మేర క్షీణిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రపంచానికి భారత్ చేస్తున్న మొత్తం ఎగుమతులు 6.9 శాతం వృద్ధి చెందాయి. దీన్నిబట్టి వెనెజువెలాతో వాణిజ్య సంబంధాలు మందగించాయని అర్థమవుతోంది. వెనెజువెలా నుంచి ముడి చమురును అధికంగా ఎగుమతి చేసుకుంటున్న దేశాల్లో అమెరికా మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత చైనా, భారత్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న చర్చల్లో చమురు దౌత్యం కీలక పాత్ర పోషిస్తోంది. కాగా, ఈ ప్రాంతంలోని భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా వెనెజువెలాలో భారీ పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు వెనకడుగు వేయవచ్చని, ఇది చమురు ఉత్పత్తి పెంపునకు అడ్డంకిగా మారవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ సమస్య

- మొదటి పేజి తరువాయి

"సుబ్బరాయసాగర్ ప్రాజెక్ట్‌కి ఎప్పుడో నీరు రావాల్సింది, కానీ వైసీపీ పాలకులు గేట్లకు కనీసం గ్రీజు పూసిన పాపాన పోలేదు. గేట్ల సమస్య వల్లే నీటి పంపిణీలో ఇంత ఆలస్యమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్యాం గేట్ల మరమ్మతులకు నిధులు విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలోని డ్యాం గేట్ల మరమ్మతు బాధ్యతలను జలవనరుల నిపుణులు కన్నయ్యనాయుడు లాంటి వారికి అప్పగించాలి. టెండర్ల ద్వారా చేస్తే నిధులు దుర్వినియోగమయ్యే అవకాశం ఉంది" అని జేసీ చెప్పారు."ఎంపీఆర్ సౌత్ కెనాల్‌కు రూ.89 లక్షలు ఖర్చు చేసి మరమ్మతులు చేశాం. ఇప్పుడు ఎంపీఆర్ నుంచి సౌత్ కెనాల్‌కి సజావుగా నీరు వెళుతోంది. కాలువలో 280 క్యూసెక్కుల ప్రవాహం ఉంటేనే పుట్లూరు చెరువుకు నీరు చేరుతుంది. కానీ, ఎగువ ప్రాంత రైతులు అనవసరంగా గేట్లు ఎత్తి నీరు వాడుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడాం, మళ్లీ చర్చించి సమస్య పరిష్కరిస్తాం" అని తెలిపారు.

ధర్మవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై కూడా జేసీ ఫైర్ అయ్యారు. హెచ్ఎల్‌సీ నీటిపై తుంపెర డీప్‌కట్ వద్ద జరిగిన ఘటన గురించి వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని చెప్పారు. తుంపెర డీప్‌కట్ వద్ద కాలువకు అడ్డం వేసింది ధర్మవరం ప్రాంత రైతులేనని, కలెక్టర్ అడ్డు తీయించారని తెలిపారు. నీరంతా చిత్రావతి నదిలోకి వెళ్లిపోయిందని చెప్పారు. నీ చిన్నాన్న, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కొడుకులు ఎక్కడికి వెళ్లారు? అని జేసీ ప్రశ్నించారు. "వచ్చి రాజకీయాలు చేయండి. మూడేళ్ల తర్వాత పార్టీ అధికారంలోకి వస్తే చూస్తాం, చేస్తాం అని చెప్పడం కాదు. అధికారం ఉన్నా, లేకపోయినా ఒకేలా ఉండాలి. వైసీపీ అధికారంలో ఉన్నపుడు మేం రాజకీయం చేశాం. మీలా మూడేళ్ల తర్వాత చేస్తాం అనలేదు. పదేళ్లుగా గన్‌మెన్ లేకుండా తిరుగుతున్నాం. మీరు గన్‌లు పెట్టుకుని తిరుగుతున్నారు" అని విమర్శించారు.

# భారీ భూకంపానికి చిగురుటాకులా వణికిన జపాన్?

- మొదటి పేజి తరువాయి

ఉన్నాయని, ఇంత భారీ భూకంపం సంభవించినా ప్రాణనష్టం మాత్రం జరగలేదని వారు వివరించారు. భూకంపానికి సంబంధించి పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియోలు భయానకంగా ఉన్నాయి. ఒక వీడియోలో మెట్రో రైల్వే స్టేషన్, చుట్టుపక్కల భవనాలు తీవ్రంగా కదలడం కనిపిస్తోంది.భూకంప కేంద్రం భూమి లోపల సుమారు 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. షిమనే ప్రిఫెక్చర్

రాజధాని మాట్సుతో పాటు టోటోరి ప్రిఫెక్చర్ పరిధిలోని పలు నగరాల్లో భూమి తీవ్రంగా కంపించింది. భారీ భూకంపం సంభవించిన నేపథ్యంలో ఆఫ్టర్ షాక్స్ వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని ప్రజలను అధికారులు హెచ్చరించారు.

# మదురో లాగే ప్రధాని మోదీని ట్రంప్ కిడ్నాప్ చేస్తారా?

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెనెజువెలా అధ్యక్షుడిగా ఉన్న మదురోను అమెరికా అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ అంశంపై పృథ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ, వెనెజువెలా సంక్షోభంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనంగా ఉన్నారని ఆరోపించారు. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి ఎన్నికైన అధ్యక్షుడిని తొలగించినప్పటికీ భారత్ మౌనంగా ఉందని అన్నారు. అమెరికా చర్యలు ప్రపంచానికి చెడు సంకేతాన్ని అందిస్తాయని అన్నారు.

వెనెజువెలాలో ఎన్నికైన అధ్యక్షుడిని కిడ్నాప్ చేశారని, రేపు మరే దేశాధినేతకైనా ఇలా జరగవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారతదేశానికి కూడా జరగవచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు.

ప్రపంచంలోని వివిధ సంఘర్షణలపై భారత ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని తీసుకోవడంలో విఫలమైందని చవాన్ ఆరోపించారు. రష్యా, చైనాలు ఏదో ఒక వైఖరిని తీసుకున్నాయని వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాల విషయంలోనూ భారత్ స్పష్టమైన వైఖరిని చెప్పలేకపోయిందని ఆరోపించారు. మనం అమెరికాకు భయపడుతున్నట్లుగా ఉందని అన్నారు.

మదురో అమెరికాలో డ్రగ్స్ సరఫరా చేస్తున్నారంటూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వెనెజువెలా ఆయిల్ నిల్వలే కిడ్నాప్‌కు ప్రధాన కారణమని అనుమానం వ్యక్తం చేశారు. మనం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్నా, భద్రతా మండలిలో శాశ్వత సభ్యులు కావాలన్నా ప్రపంచ అంశాలపై స్పష్టమైన వైఖరిని తీసుకోవాలని అన్నారు.భారతదేశ ఉత్పత్తులపై అమెరికా అధిక వాణిజ్య పన్నులు విధించడాన్ని పృథ్వీరాజ్ చవాన్ తప్పుబట్టారు. మన ఎగుమతులపై ప్రత్యక్ష నిషేధం విధించలేక, వాణిజ్యాన్ని ఆపేందుకు సుంకాలను ట్రంప్ ఒక సాధనంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. అమెరికాకు ఎగుమతులు చేయడం ద్వారా గతంలో ఆర్జించిన లాభాలు ఇప్పుడు రావని, మనం ప్రత్యామ్నాయ మార్కెట్లను అన్వేషించాలని అన్నారు.

పృథ్వీచవాన్ వ్యాఖ్యలు దారుణం

పృథ్వీరాజ్ చవాన్ చేసిన వ్యాఖ్యలపై జమ్ము కశ్మీర్ మాజీ పోలీసు అధికారి ఎస్పీ వైద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుడి వ్యాఖ్యలు దేశాన్ని అవమానించేలా ఉన్నాయని మండిపడ్డారు. పృథ్వీరాజ్ చవాన్ బ్రెయిన్ డెడ్ అయిందని, నిరక్షరాస్యుడని, మూర్ఖుడంటూ సామాజిక మాధ్యమాల్లో నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.మదురోకు ట్రంప్ చేతిలో ఎదురైన అనుభవమే మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కూడా జరగాలని కాంగ్రెస్ నేత చవాన్ కోరుకోవడం దేశాన్ని అవమానించడమేనని వైద్ అన్నారు. పృథ్వీరాజ్ చవాన్ కనీసం మాట్లాడే ముందు ఆలోచన చేయాల్సిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అసలు భావజాలం ఇదేనా, ఇప్పుడు వారి రంగు బయటపడుతోందని అన్నారు.

## కాశీ ఎక్స్‌ప్రెస్ కు బాంబు బెదిరింపు

కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు కాల్ రావడంతో కలకలం రేగింది. గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి వెళుతున్న కాశీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు రైలును 'మౌ' రైల్వే స్టేషన్‌లో నిలిపి తనిఖీలు చేపట్టారు. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఈ ఘటనపై 'మౌ' రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎలమరన్ మాట్లాడుతూ, కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు వచ్చిందని తెలిపారు. రైలు స్టేషన్‌కు చేరుకున్న వెంటనే ప్రయాణికులందరినీ కిందకు దించి, ప్రతి బోగీలో క్షుణ్ణంగా తనిఖీలు చేశామని చెప్పారు. పేలుడు పదార్థాలు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ బెదిరింపు కాల్ ఎక్కడి నుంచి వచ్చిందో విచారణ జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం ఫోన్ కాల్ రాగానే 'మౌ' పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్‌తో కలిసి రైల్వే స్టేషన్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.

# ఏపీలో 14 కొత్త ప్రాజెక్టులు ఇవే... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎస్ఐపీబీ

- మొదటి పేజి తరువాయి

వెబ్ సోల్ రెన్యూవబుల్-నాయుడుపేట-రూ. 3538 కోట్లు-1980 ఉద్యోగాలుటాటా పవర్-నెల్లూరు జిల్లా-రూ. 6675 కోట్లు-1000 ఉద్యోగాలురామ్ కో సిమెంట్స్- నంద్యాల జిల్లా-రూ. 1500 కోట్లు-300 ఉద్యోగాలుషిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ -కడప జిల్లా-రూ. 5571 కోట్లు-5000 ఉద్యోగాలుఎథిరియల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్-తిరుపతి జిల్లా-రూ. 578 కోట్లు-382 ఉద్యోగాలుపయనీర్ క్లీన్ యాంప్స్-చిత్తూరు జిల్లా-రూ. 159 కోట్లు-600 ఉద్యోగాలురాధికా వెజిటబుల్స్ ఆయిల్స్ -విజయనగరం జిల్లా-రూ. 234 కోట్లు-165 ఉద్యోగాలు

రిలయెన్స్ కన్స్యూమర్స్-అనకాపల్లి జిల్లా- రూ. 30 కోట్లు.

# కోనసీమలో ఓఎన్జీసీ గ్యాస్ బ్లోఅవుట్... ఇంకా అదుపులోకి రాని మంటలు

- మొదటి పేజి తరువాయి

రిపేర్ పనులు చేస్తుండగా అధిక పీడనంతో గ్యాస్, ముడి చమురు బయటకు చిమ్మి ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో సమీప గ్రామాల్లో భయాందోళన వాతావరణం నెలకొంది.ఓఎన్‌జీసీ సాంకేతిక నిపుణులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ నిపుణుల సహాయం కూడా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకుని, బావిని చల్లబరిచే పనులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతానికి నీరు, మట్టితో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు రెండు లారీల్లో కూలెంట్ ను తీసుకువస్తున్నారు. దీని సాయంతో మంటలు ఆర్పడంలో పురోగతి కనిపిస్తుందని భావిస్తున్నారు.కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్ కుమార్, ఎస్పీ రాహుల్ మీనా ఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఇరుసుమండ, మోరి గ్రామాలకు చెందిన సుమారు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన అమలాపురం ఎంపీ గంటి హరీశ్ బాలయోగి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని చెప్పారు. బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఘనత మాదే: వైసీపీకి పీవీఎన్ మాధవ్ కౌంటర్

- మొదటి పేజి తరువాయి

వైసీపీ నేతలకు అలవాటుగా మారిందని విమర్శించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు వల్ల ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ విషయాన్ని వైసీపీ నేతలు కూడా స్వాగతించాలని ఆయన కోరారు.ఇదే సందర్భంగా రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల గురించి కూడా మాధవ్ మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి సమస్యల పరిష్కారానికి ట్రైబ్యునల్స్ ఉన్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా కొన్ని కొత్త ప్రాజెక్టులను ప్రకటించిందని, పాత ప్రాజెక్టులను పూర్తిచేయడంపై దృష్టి పెట్టిందని తెలిపారు. హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి కుప్పం వరకు నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పురుషోత్తపట్నం పనులు పూర్తిస్థాయిలో మొదలవుతాయని, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే ఏపీ సమగ్రాభివృద్ధి శరవేగంగా జరుగుతుందని మాధవ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత.. ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారా?

- మొదటి పేజి తరువాయి

అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015 ఫిబ్రవరి 28 (శనివారం), 2016 ఫిబ్రవరి 28 (ఆదివారం) తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సరైన సమయంలో తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

**ఫిబ్రవరి 1 తేదీ ఎందుకంత ముఖ్యం?**

2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. కొత్త ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్ 1) ప్రారంభమైన తర్వాత కూడా కొన్ని నెలల పాటు బడ్జెట్ ఆమోదం పొందకపోయేది. ఈ సమయంలో ప్రభుత్వ ఖర్చుల కోసం పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్' ను ఆమోదించాల్సి వచ్చేది. ఈ జాప్యాన్ని నివారించడానికి 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది.గతంలో ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలు కూడా ఉన్నాయి. కోవిడ్-19 సమయంలో, అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012లో ఆదివారం నాడు సభ జరిగింది. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్ తేదీపై ప్రభుత్వం సంప్రదాయం, సౌలభ్యం మధ్య సమన్వయం సాధిస్తూ త్వరలోనే తుది నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## పెన్ పవర్ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం / అంబాజీపేట,పెన్ పవర్,జనవరి 06:**ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా దిన పత్రిక లు నిలుస్తాయని,ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయడంలో పత్రిక లు కీలక పాత్ర వహిస్తాయని డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా అన్నారు. ఎస్పీ కార్యాలయం లో ఎప్పటికీ అప్పుడు తాజా వార్తలతో ప్రజల మన్ననలు పొందుతున్న పెన్ పవర్ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం ఎస్పీ రాహుల్ మీనా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.డిజిటల్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా వేగంగా దూసుకుపోతున్న దినపత్రికలకు ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేసారు.ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు మధ్య వారధిగా దిన పత్రిక లు నిలుస్తాయన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయడంలో పత్రిక లు కీలక పాత్ర వహిస్తాయని అన్నారు.పాత్రికేయులు విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అమలాపురం పెన్ పవర్ పాత్రికేయులు ఎం.వి.దుర్గాప్రసాద్,రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరించాం



### గ్యాస్ లీకేజ్ మంటల నియం త్రణ చర్యలు వేపట్టిన ఓఎన్జిసి అధికారులు

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6:** మలికిపురం మండలం

ఇరుసుమండ గ్రామంలో నిన్న జరిగిన గ్యాస్ లీకేజ్ తో చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వారు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని మంటలు అదుపు లోనికి వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయులు సమావేశం నిర్వహించి గ్యాస్ లీకేజీ సందర్భంగా ఓఎన్జిసి చేపట్టిన గ్యాస్ లీకేజ్ మంటల నియం త్రణ చర్యల పరిణామాలను పాత్రికేయులకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓ ఎన్ జి సి చమురు బావి నందు పెర్ఫోరేషన్ చేస్తుండగా ఈ నెల 5 వ తేదీ ఉదయం 11:30 గంటలకు గ్యాస్ లీకేజీ అయ్యి 12:30 గంట లకు మంటలు వ్యాపిం చాయని తెలిపారు. ఈ యొక్క మం టలను అదుపు చేసేందుకు బోరుబావి చుట్టూ పంట కాలువల నుండి నీటిని నాలుగు పంపులు ద్వారా నీటిని పంపిణీ చేస్తుండడం మూలంగా మం టలు చాలావరకు అదు పులోకి వచ్చాయన్నా రు. ఇరుసుమండ లక్కవరం, గుబ్బల వారి పాలెం గ్రామాలకు చెందిన సుమారు 450 మందిని బ్లో అవుట్ సంఘటన మూలంగా సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. ఈ మూడు గ్రామాల వారు ఎటువంటి భయాందోళనల కు గురి కావాల్సిన అవస రం లేదని గ్యాస్ లీకేజీ మంటలు 90% తగ్గు ముఖం పట్టాయని రానున్న నాలుగు రోజులలో మంట లు అదుపులోకి వస్తాయని మొత్తం మీద వారం రోజు లలో బోరు బావికి క్యాపిం గు బిగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒకేసారి బోరు బావులు మంటలు అదుపు చేయడం వల్ల శాస్త్రీయంగా పర్యావర ణపరంగా ఇబ్బం దులు ఉన్నాయని ప్రత్యే క గ్యాస్ లీక్ నియంత్రణ టీము లు నిర్ధారించిన నేపథ్యంలో వారి సూచనల మేరకు క్రమక్రమంగా మంటలను అదుపు చేస్తూ 4 రోజులలో పూర్తిగా మంటలను నిలు పుదల చేయడం జరుగు తుందన్నారు. రెండు ప్రత్యేక నిపుణులతో కూడిన గ్యాస్ లీకేజ్ నియంత్రణ టీములు ముంబై , నుంచి డ్రిల్లింగ్ ప్రాం తానికి చేరుకొని నియం త్రణ చర్య లకు సిద్ధమ య్యాయన్నా రు గ్యాస్ లీకేజీబ్లో అవుట్ మూలంగా ఇరుసుమండ గ్రామంలో బోరుబావి చుట్టు పక్కల మూడు ఎకరాల విస్తీర్ణంలో వరి పంట 75 కొబ్బరి చెట్లు దెబ్బతిన్నాయని, అదేవి ధంగా సుమారు 450 మందికి పునరావాసం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉత్త ర్వుల మేరకు నష్టాల అంచ నాలను గణించి నష్టపరి హారాలను అందిం చడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శాంత నూరు దాస్, రాజమండ్రి, సక్సేన న్యూ ఢిల్లీ, జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్, రాహుల్ మీనా తదితరులు పాల్గొ న్నారు.

### పోలవరం ముంపు

# బాధితులకు న్యాయం చేస్తాం

### జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 6 :**

పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితుల అంశాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి అర్హులైన బాధితులకు తగు న్యాయం చేయడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం ఇంచార్జ్ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు.చింతూరు డివిజన్‌లోని కూనవరం మండలం చుచిరేవుల గూడెం గ్రామాన్ని పోలవరం ముంపు గ్రామంగా ప్రకటించి, అక్కడ నివసిస్తున్న 60 కుటుంబాలకు పునరావాసం మరియు పునర్వ్యవస్థీకరణ (ఆర్ అండ్ ఆర్) ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ పడిగెల రాములమ్మ, పడిగెల రాజేశ్వరి, మెంతుల కన్నమ్మ, జి.కన్నమ్మలు ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్‌కు దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సంప్రదించి నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి అవసరమైన నివేదికలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ముంపు బాధితుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా అన్ని విధాల చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## మూతపడ్డ పశు వైద్యశాల..

## ఇబ్బందులు పడుతున్న పాడి రైతులు పట్టించుకోని అధికారులు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:6:**పాడి పశువులకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో మండలంలోని చిన కొండేపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పశు వైద్యశాలలో వైద్యాధికారి ఇక్కడికి రాకపోవడం కనీసం సిబ్బంది కూడా ఎవరూ లేకపోవడంతో పశు వైద్యశాల పూర్తిగా మూతపడింది. ప్రభుత్వం పాడి పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. అసలే వ్యాధుల కాలం పాడి పశువులకు అనేక వ్యాధులు సోకుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో వాటి ఆరోగ్య పరిస్థితిపై పట్టించుకునే అధికారులు కరువయ్యారు. ప్రధానంగా మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల గొర్రెల పైన ఆవుల పైన కుక్కలు దాడులు అధికంగా జరుగుతున్న విషయం తెలిసిందే ఇటువంటి సమయంలో పాడి పశువులకు సరైన వైద్యం అందింతే పశు ప్రాణస్టం ఇంత జరిగి ఉండేది కాదని పాడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది లేని పశు వైద్యశాల ఎందుకు పశు వైద్యశాలలో వైద్య అధికారి లేరు సరే కనీసం సిబ్బంది కూడా ఈ పశువైద్య శాలకు ప్రధానంగా ఉన్న వైద్య అధికారి నామకరణంగా విధులకు హాజరవడంతో పాడి రైతుల సమస్యలు పట్టించుకునే వారు కరువయ్యారని పాడి రైతులకు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు పాడి రైతులు కోరుతున్నారు.

# భోగాపురం విమానాశ్రయంతో ఉత్తరాంధ్రకు విశ్వఖ్యాతి

### ఎయిర్‌పోర్ట్‌కు ప్రాణం పోసింది సీఎం చంద్రబాబే : మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, పెన్ పవర్, జనవరి 6:**

భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు ద్వారా ఉత్తరాంధ్రకు విశ్వఖ్యాతి దక్కనుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణా నికి కర్త, కర్మ, క్రియగాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.జగన్ పాలనలో ఫైళ్లలోనే మగ్గిన భోగాపురం విమానాశ్రయ ప్రాజెక్ట్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శరవేగంగా ముందుకు తీసుకువెళ్లి పూర్తి దశకు చేర్చిందని మంత్రి పేర్కొన్నారు. 201419 మధ్య సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి, భూసేకరణ, కేంద్ర అనుమతులు, పెట్టుబడుల సమీకరణ వంటి క్లిష్ట అంశాలను సమర్థంగా పరిష్కరించి ప్రాజెక్టును పట్టాలెక్కించారని గుర్తు చేశారు.జగన్ పాలనలో ఈ కీలక ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేయడంతో ఉత్తరాంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. అభివృద్ధి అంటే ప్రకటనలు కాదని, నిర్ణయాలు, కార్యాచరణ, ఫలితాలే నని చంద్రబాబు పాలన మరోసారి నిరూపిస్తోందన్నారు. భోగాపురం విమానాశ్రయం ద్వారా పరిశ్రమలు, ఐటీ, పర్యాటక రంగాల్లో భారీ పెట్టుబడులు వచ్చి వేలాది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని,విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో ఆర్థిక విప్లవం సాధ్యమవుతుందన్నారు.నాలుగేళ్ల అభివృద్ధిని అడ్డుకున్న వారికి ఇప్పుడు విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి ఘాటుగా వ్యాఖ్యానించారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి గేట్వేగా నిలుస్తుందని, ఇది పూర్తిగా సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వ విజయమని మంత్రి వాసంశెట్టి సుభాష్ తేల్చిచెప్పారు.

# ఇసుక వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి




### కలెక్టరేట్‌లో మైన్స్ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం

### మంత్రి కొల్లు రవీంద్ర

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 6 :**రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కొన్ని సమస్యలు ఉన్నాయని , వాటిని సమర్థవంతంగా అధిగమించాలని ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ చేయడం పై దృష్టి సారించాలని రాష్ట్ర ఎక్సైజ్ మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పనితీరుపై రాష్ట్ర మైన్స్, జియాలజీ మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో ఇసుక విధానాల్లో జరిగిన లోపాల కారణంగా భవన నిర్మాణ రంగం వెనుకబడిందని, అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపరాధ రుసుములపై చేసిన ఆరోపణలను పరిశీలిస్తామని, చట్టబద్ధమైన విధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇసుక లభ్యమయ్యే లోపాలను గుర్తించి సరిదిద్దాలని, ఇసుక రవాణా బిల్లులు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా, అధిక లోడ్, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంతృప్తి ముఖ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇసుక రవాణా విషయంలో ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో గత మూడు నెలల్లో సుమారు 10 శాతం పెరుగుదల నమోదవడం సానుకూల పరిణామమని, ఈ స్థాయిని మరింత పెంచేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, మంత్రి చేసిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారిస్తామన్నారు. అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై గనులు, పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, ఇసుక లారీలలో ఓవర్‌లోడింగ్ కారణంగా రహదారి ప్రమాదాలు పెరిగి ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు ఇసుక లారీలపై కఠిన పర్యవేక్షణ చేపట్టి అధిక లోడ్‌ను అరికట్టాలని, నదుల్లో బోట్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా కట్టడి చేయడానికి పోలీస్ శాఖ ఇతర విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి జిల్లా ప్రగతిపై వివరాలు తెలియజేస్తూ, ఏ పి ఎస్ ఎంఎస్ రియల్‌టైమ్ డిజిటల్ ట్రాకింగ్ అమలుతో పారదర్శకత పెరిగిందన్నారు. జిల్లాలో 77 చట్టబద్ధ అనుమతులున్న ఇసుక రీచ్‌లలో సుమారు 4.13 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అదనంగా అనుమతుల ప్రక్రియలో ఉన్న 43 రీచ్‌లలో 1.36 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అక్రమ రవాణాపై చర్యలతో సరిహద్దు గ్రామాల్లో ఇసుక బుకింగ్‌లు సుమారు 83 శాతం తగ్గాయని, గ్రావెల్, ఓపెన్ ఎర్త్, రోడ్ మెటల్ అక్రమ తవ్వకాలపై రూ.39.31 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మితతో పాటు మైన్స్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్ అధికారులు, బోట్స్‌మాన్ సొసైటీ, క్వారీ యూనియన్, ఇసుక రీచ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమజిల్లా లో వరుస బ్లో అవుట్ లు ఓఎన్జీసీ నిర్లక్ష్యమే! - సిపిఎం



**అమలాపురం/అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6**:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల కొమ్ముకాస్తూ సామాన్యుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నాయని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ధ్వజమెత్తారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మలికిపురం మండలం, ఇరుసుమండ గ్రామంలో ఇటీవల సంభవించిన ఆయిల్ బ్లో అవుట్ ఘటన పూర్తిగా ఓఎన్జీసీ సంస్థ యొక్క సాంకేతిక వైఫల్యం, అపరిమిత నిర్లక్ష్యం వల్లే జరిగిందని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. ప్రమాద స్థలాన్ని సిపిఎం జిల్లా కమిటీ బృందం సందర్శించి, బాధితుల గోడును, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఓఎన్జీసీ యాజమాన్యం కాలం చెల్లిన పైపులైన్లు, నాసిరకం పరికరాలతో పనులు నిర్వహించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు పునరావృతమవుతున్నాయని మండిపడ్డారు. ఇరుసుమండ గ్రామంలోని మోరి-5 చమురు మరియు గ్యాస్ బావి ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థ అయిన యాజమాన్యంలోనే ఉన్నప్పటికీ ఈ బావి నిర్వహణ, ఉత్పత్తి పెంచే పనుల కోసం ఓఎన్ జిసి ఒక ప్రైవేట్ సంస్థకు కాంట్రాక్టు ఇచ్చింది అహ్మదాబాద్‌కు చెందిన డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

2024లో సుమారు 1,402 కోట్ల రూపాయల భారీ కాంట్రాక్టుతో ఓఎన్ జిసి ఈ బావి బాధ్యతలను ప్రైవేట్ కంపెనీకి వెలికి తీసే బాధ్యత అప్పగించింది.

వాస్తవంగా ఈ బావిలో గ్యాస్ ఒత్తిడి తగ్గిపోయిందని, ఉత్పత్తి భారంగా మారిందని, అందుకే అత్యాధునిక సాంకేతికత కలిగిన ప్రైవేట్ సంస్థ డీప్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కు ప్రొడక్షన్ ఎన్‌హాన్స్‌మెంట్‘ కోసం అప్పగిస్తున్నామని గతంలో ప్రకటించారు అయితే ఇది వాస్తవం కాదని . నేడు అధిక పీడనం వలన బ్లో అవుట్ జరిగిందని ఓఎన్జిసి అవినీతికి పాల్పడిందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రైవేట్ కంపెనీ లాభాల వేటలో పడి భద్రతా నిబంధనలను గాలికొదిలేసిందని, బావి పీడనాన్ని అంచనా వేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఫలితంగానే జనవరి 5న ఈ ప్రమాదం జరిగిందని, దీనికి ఓఎన్ జిసి ఉన్నతాధికారులే జవాబుదారీ వహించాలని డిమాండ్ చేసారు.

కేవలం ఉత్పత్తి పెంచడం అనే పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీకి వందల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును కాంట్రాక్టు రూపంలో ఇవ్వడం వెనుక భారీ కుంభకోణం ఉందని ఆరోపించారు. సంస్థ లోపల ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించకుండా, అధిక లాభాలను ప్రైవేట్ వ్యక్తులకు మళ్లించే ప్రయత్నం ఇదని ఆయన అన్నారు. 1995లో జరిగిన పాసర్లపూడి బ్లో అవుట్ ఘటన కోనసీమ ప్రజలను అతలాకుతలం చేసిందని, ఆ తర్వాత తాండవపల్లి ఘటన కూడా తీవ్ర భయాందోళనలకు గురిచేసిందని గుర్తు చేస్తూ.. ప్రస్తుత ఇరుసుమండ గ్రామ ఘటన ఓఎన్జీసీ అధికారుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఓఎన్జీసీ, గెయిల్, రిలయన్స్, అదానీ వంటి కంపెనీల కార్యకలాపాల వల్ల జిల్లాలో కాలుష్యం కోరలు చాస్తోందని, భూగర్భ జలాలు విషతుల్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం, భారీ ఎత్తున క్రూడ్ ఆయిల్, గ్యాస్ వెలికితీస్తున్న భూమిలో తిరిగి సాయిల్ ఫిల్లింగ్ (మట్టిని నింపడం) వంటి రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్ల భూమి కుంగుబాటుకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో నగరంలో జరిగిన గ్యాస్ పైపులైన్ పేలుడు ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోగా, 40 మంది క్షతగాత్రులైన విషాద ఘటన నుండి నేటికీ అధికారులు పాఠాలు నేర్చుకోలేదని ఆయన విమర్శించారు. కేంద్రంలోని

బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఓఎన్జీసీ, గెయిల్ వంటి వాటిని బలోపేతం చేయకుండా, కావాలనే రక్షణ చర్యలు, నూతన టెక్నాలజీని అడ్డుకుంటోందని, ఈ సాకుతో మొత్తం రంగాలను ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయాలనే కుట్ర చేస్తోందని కారెం వెంకటేశ్వరరావు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ప్రజలను రక్షించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ నేపథ్యంలో, ప్రమాదం వల్ల నష్టపోయిన రైతులు, మత్స్యకారులు, స్థానిక ప్రజలకు ఓఎన్జీసీ తక్షణమే భారీ పరిహారం చెల్లించాలని, జిల్లాలోని అన్ని ఆయిల్, గ్యాస్ పైపులైన్లపై యుద్ధ ప్రాతిపదికన ‘సేఫ్టీ ఆడిట్‘ నిర్వహించి కాలం చెల్లిన పైపులను మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, గ్యాస్ లీకేజీ ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని, కాలుష్యం మరియు ప్రమాదాల బారిన పడుతున్న స్థానిక యువతకు ఓఎన్జీసీలో శాశ్వత ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనలో చూపుతున్న వివక్షను వీడాలని, స్థానికులకే ఉద్యోగాలు అనే నినాదంతో సిపిఎం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మరియు ఓఎన్జీసీ యాజమాన్యం తమ మొండివైఖరి వీడి బాధితులను ఆదుకోకపోతే, సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా

వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి. దుర్గాప్రసాద్, ఎన్ బలరాం, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు,సిపిఎం జిల్లా నాయకులు పీతల రామచంద్రరావు, సఖిలే సూర్యనారాయణ సిహెచ్. సూర్యప్రకాశరావు, బుంగ సత్యనారాయణ, తాడి శ్రీరామ్మూర్తి, కెవిపిఎస్ జిల్లా నాయకులు చింతా వీరప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాగాపు ఆదినారాయణకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి

* ఏపీఐఐసీ భూసేకరణ కార్యాలయంలో నియామకం



**కాజులూరు, పెన్ పవర్, జనవరి 6**:కాజులూరు1 గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మాగాపు ఆదినారాయణకు పదోన్నతి లభించింది. జిల్లా కేంద్రం కాకినాడలోని ఏపీఐఐసీ భూసేకరణ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఆయనను నియమిస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.రెవెన్యూ శాఖలో గత 18 సంవత్సరాలుగా కర్తవ్యనిష్టతో, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందిన ఆదినారాయణకు ఈ పదోన్నతి రావడం పట్ల సహచర ఉద్యోగులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సేవలు మరింత ఉన్నత స్థాయిలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాగాపు ఆదినారాయణ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పదోన్నతి కల్పించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరింత బాధ్యతతో ప్రజలకు సేవలందిస్తానని చెప్పారు.

ఏపీఐఐసీ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఆదినారాయణను తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు, వ్యవసాయ అధికారి అశోక్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేగేశ్వరరావు, సహచర గ్రామ రెవెన్యూ అధికారులు ఈశ్వరరావు, పట్టాభి, రాయుడు, సూర్యనారాయణమూర్తి, సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణ, సత్యనారాయణ, శివకుమార్, సుబ్బారెడ్డి, కార్యాలయ సిబ్బంది, గ్రామ సేవకులు తదితరులు అభినందించారు.

## రైతుల అవగాహన సదస్సు, రైతుల పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 6**:గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామం లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల అవగాహనా సదస్సు మరియు రైతుల పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది

ఏ.డి.ఏ శ్రీనివాసు మరియు డి ఆర్ సి, ఏ ఓ సంజీవ్ మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలలో ఎరువుల యాజమాన్యం మరియు పామ్ ఆయిల్ లో అంతరపంటగా అపరాల సాగును చేయాలని ఇప్పటివరకు సాగు చేయని భూముల్లో నువ్వులు పంట వంటి పంటలు సాగు చేయాలని మరియు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి చేయు రైతులు కంపెనీలతో చట్టబద్ధం ఆయన ఒప్పందం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది మరియు యూరియా అందరికీ అందుబాటులో సమృద్ధిగా ఉందని దాల్వాలో పంట పండించే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకుని యూరియా కార్డులను కూడా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచలకు జగ్గంపేట శ్రీనివాసు , కాకినాడ జిల్లా వనరుల కేంద్రం పెద్దాపురం ఏ ఓ సంజీవ్ , మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ , ఏఈఓ బలరాం, గ్రామ వ్యవసాయ సహాయకులు బి. జాన్ క్రిస్టోఫర్, గ్రామ నాయకులు రైతులు మరియు గండేపల్లి మండల అన్ని గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# కుడుపూడి రాఘవమ్మకు ఐద్వా ఘన నివాళి




మహిళా ఉద్యమానికి ఆమె సేవలు చిరస్మరణీయం

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 6**:అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సీనియర్ నాయకురాలు కుడుపూడి రాఘవమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక కచేరిపేటలో ఐద్వా ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జి. భూలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్. రమణి మాట్లాడుతూ కుడుపూడి రాఘవమ్మను అందరూ “అమ్మ”గా పిలిచేవారని, తూర్పుగోదావరి జిల్లాలో ఐద్వా వ్యవస్థాపకుల్లో ఒకరిగా వాసంశెట్టి మాతాజీతో కలిసి ఉద్యమాన్ని బలోపేతం చేశారని తెలిపారు. కోనసీమ ప్రాంతంలో మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కార్మిక సంఘాల నిర్మాణంలో ఆమె కీలక పాత్ర పోషించా రని పేర్కొన్నారు.ఎంత దూరమైనా కాలినడకన వెళ్లి కార్యకర్తల ఇళ్లలో ఉండి వారి కష్టసుఖాలు తెలుసుకునే నిబద్ధత ఆమెకు ప్రత్యేక గుర్తింపు నిచ్చిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ మహిళా సంఘంలో చురుకుగా పనిచేయడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు ఆర్.గౌరీ, ఓలేటి కుమారి, సిహెచ్.మంగయమ్మ, దుర్గ,మంగ, గంగ,రాజేశ్వరి,సిహెచ్. నూకరత్నం, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ప్రారంభమైన ఆదిత్య ప్రో కార్డింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ - 2026

**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 6**:ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ “ఛాంపియన్ షిప్ 2026 సీజన్-6” పోటీలు ఉత్సాహంగా ప్రారంభమైనాయి. మన రాష్ట్రం గల ఇంజనీరింగ్ కళాశాలల నుండి మరియు మహారాష్ట్ర రాష్ట్రం నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 14 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న టీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందని ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించడం నేర్చుకోవడం జరుగుతుందని పోటీలు అనగా ఎవరో ఒకరు విజేతగా నిలుస్తారు అయితే పోటీలో పాల్గొనడం గొప్ప అవకాశం అని ఇటువంటి చక్కటి పోటీలు ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి, మెకానికల్ విభాగం వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మెకానికల్ విభాగం అధిపతి డా. భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య నిర్వహిస్తున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ 6 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో ముఖ్య అథితి గా శ్రీ నితిన్ డాంగ్ వాల్, హెడ్ బస్ సేల్స్, విఇ కమర్షియల్ వెహికల్స్ లిమిటెడ్ పాల్గొన్నారు. ఈ పోటీలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలు నిష్ణాతులైన న్యాయనిర్ణేతలు పరీక్షించి



విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులకు వసతి, భోజన సదుపాయాలు సమకూర్చడం జరిగింది. ఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. సతీష్ రెడ్డి తెలిపారు. బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ యం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ రమాశ్రీ, ప్రో వైస్ ఛాన్సలర్ (ఈ అండ్ ఎస్) డాక్టర్ ఎ.రమేష్, రిజిస్టర్ డాక్టర్ జి. సురేష్, డాక్టర్ డి. కిషోర్ , స్టూడెంట్స్ అఫ్ఫైర్స్, వివిధ విభాగాల డీన్లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి, కోఆర్డినేటర్స్. ఎం రాహుల్ భారతి బి , యం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## వాడపల్లి జడ్పీ హైస్కూల్‌లో దుస్తులు పంపిణీ

* బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 6**:ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్పాన్సర్ ఎ చైల్డ్ కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రూ.12,000 వ్యయంతో 15 మంది విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతి వంశీకృష్ణ మాట్లాడుతూ, పేద విద్యార్థుల అభ్యున్నతికి బిగ్ హెల్ప్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యతో పాటు అవసరమైన మౌలిక సహాయాన్ని అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వాడపల్లి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు కెఈవి కృష్ణమూర్తి, కె. హైమవతి, డి. సునీత, డి.వి. ప్రభాకరం, జె. సత్యనారాయణ రెడ్డి, కడలి ప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు బిగ్ హెల్ప్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

* అతివేగం వద్దు సమయపాలన పాటించాలి: డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి



**కాకినాడ, పెన్ పవర్,జనవరి 6**:స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కాకినాడ మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదిత్య విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు తెలిపారు.ఆదిత్య విద్యాసంస్థల్లో సేవలు అందిస్తున్న బస్సు డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే, తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని సూచించారు. ఆదిత్య విద్యాసంస్థల్లో డ్రైవర్లకు అందిస్తున్న సదుపాయాలు, ప్రోత్సాహకాల గురించి వివరించారు.అతివేగాన్ని నివారించి సమయపాలన పాటించాలంటూ డ్రైవర్లకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి మాట్లాడుతూ, డ్రైవర్లు బస్సులో ప్రయాణించే విద్యార్థుల పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తన కలిగి ఉండాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.రవాణా శాఖ మేనేజర్ కృష్ణమూర్తి డ్రైవర్లు తప్పనిసరిగా పాటించాల్సిన భద్రతా నియమాలను వివరించారు.ఈ సందర్భంగా గత నెలలో శ్రీకిరణ్ ఐ హాస్పిటల్ నిర్వహించిన కంటి వైద్య పరీక్షల్లో కళ్లజోళ్లు అవసరమైన 30 మంది డ్రైవర్లకు డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి చేతుల మీదుగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు.అలాగే సుదీర్ఘకాలంగా ఆదిత్య విద్యాసంస్థల రవాణా విభాగంలో సేవలందిస్తున్న డ్రైవర్లను సత్కరించి నగదు ప్రోత్సాహకాలను అందించారు.అనంతరం మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించగా, ఇందులో కార్డియాలజిస్ట్ డాక్టర్ చెన్నకేశవరావు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ లక్ష్మణ్ రోహిత్ పాల్గొని బీపీ, బ్లడ్ షుగర్, ఈసీజీ, 2డీ ఈకో తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్లు, క్లీనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ ప్రోగ్రాం మేనేజర్ జి. శివప్రసాద్, కోఆర్డినేటర్ సూర్య భాస్కర్, ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కే. కరుణ, వైస్ ప్రిన్సిపాల్స్ సత్యనారాయణ, జి. నాగ శ్రీకాంత్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని, సురేఖ, ఫిజికల్ డైరెక్టర్ సత్యవతి, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 9న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటన

* ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 6**:ఈ నెల 9వ తేదీన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడలో నిర్వహించనున్న పర్యటనకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను కాకినాడ నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పరిశీలించారు.కాకినాడ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లపై రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మూర్తితో కమిషనర్ చర్చించారు.పర్యటన సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం రమణయ్యపేట మార్కెట్ సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఇంచార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్కడ అల్పాహారం స్వీకరిస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యత, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ఫీడ్‌బ్యాక్ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్,హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్,శానిటేషన్ సూపర్వైజర్ నాయుడు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలను ప్రైవేట్ హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేస్తాం

* కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 6:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ప్రైవేట్ విద్యా సంస్థల హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కాకినాడ నగరంలోని జగన్నాధపురంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం నెం. 1, శివాలయం వద్ద ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం నెం. 2, డైరీ ఫారం సెంటర్ వద్ద ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం, అలాగే పీఆర్ ప్రభుత్వ కళాశాల వసతి గృహాలను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇంజనీరింగ్ అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు, భవనాల శిథిలావస్థ, మౌలిక వసతుల కొరతను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వసతి గృహ వార్డెన్లు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ, ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినీల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ తగిన వసతి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సుమారు 60 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుందని, ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలికల వసతి గృహం నెం. 2లో విద్యార్థినీలకు అన్ని మౌలిక సదుపా యాలు కల్పించనున్నట్లు, అలాగే డైరీ ఫారం సెంటర్‌లోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న నేపథ్యంలో అక్కడ కూడా అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పీఆర్ ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో దాతల సహకారంతో అన్ని మౌలిక వసతులు కల్పించి, ప్రైవేట్ హాస్టళ్లకు ధీటుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.



విద్యార్థినీలకు అనుకూలమైన, సురక్షిత మైన మరియు ఉత్తమ వాతావరణంలో ఉండేలా నూతన వసతి గృహాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు జి. శ్రీనివాసరావు, ఏబీసీ డబ్ల్యుఓ రామకృష్ణ, వసతి గృహ వార్డెన్ ఫ్లోరెన్స్, మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ మచ్చారావు, డీఈ ఆదినారాయణ, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఓమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రలతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీచేసిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6:** ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ను మండల పరిధి పసుపల్లి, ముక్కామల గ్రామల లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రీ-సర్వేలో భాగంగా రైతులకు రాజముద్రలతో కూడిన 1154 మంది లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో వ్యక్తుల ఫోటోలను పాస్‌పుస్తకాలపై ముద్రించి పబ్లిసిటీకి ఉపయోగించారని విమర్శించారు. కానీ మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి ఆర్భాటాలకు తావు లేకుండా, ఖచ్చితమైన పాలనతో రైతును రాజులాగా చూసే విధానాన్ని అమలు చేస్తోందని అన్నారు. నాయకుల ఫోటోలు లేకుండా, కేవలం రాజముద్రలతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలు రైతులకు అందించడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకతని పేర్కొన్నారు. ఈ మండలంలో మొదటి విడతగా ఈ పాస్‌పుస్తకాల పంపిణీ పూర్తయ్యిందని, రెండో విడతలో రీ-సర్వే పూర్తయిన రైతులకు కూడా రాజముద్రలతో కూడిన కొత్త పాస్‌పుస్తకాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నాలుగో దశ రీ సర్వేను తప్పులకు తావులేకుండా సజావుగా నిర్వహించాలి

* సర్వే అధికారులకు ఇన్చార్జి కలెక్టర్, జేసీ అపూర్వ భరత్ ఆదేశాలు



**కాకినాడ, పెన్ పవర్, జనవరి 06:** జిల్లాలో కొనసాగుతున్న నాలుగో దశ రీ సర్వేను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా సజావుగా నిర్వహించాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సర్వే అధికారులను ఆదేశించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్‌లో మండలాల సర్వేయర్లతో సమావేశం నిర్వహించిన జేసీ అపూర్వ భరత్, రీ సర్వే పురోగతి, క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగో దశ రీ సర్వే కింద పెద్దాపురం డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో 24 గ్రామాల్లో సర్వే జరుగుతుందని తెలిపారు. మొత్తం 65 వేల ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ సర్వేకు 71 ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అవసరమైన రోవర్లు, ల్యాప్‌టాప్‌లు సిబ్బందికి అందుబాటులో ఉన్నాయని చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బంది సర్వే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలని, సరిహద్దు వివాదాలు తలెత్తకుండా సంబంధిత రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సర్వే శాఖ ఏడీ కె. శ్రీనివాసరావు, వివిధ మండలాల సర్వేయర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు అందించే గొప్ప వేదికలు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6:** మండలంలోని స్థానిక కొర్లపాటి వారి పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 28వ లక్ష తులసి మహోత్సవంలో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష తులసి మహోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సద్భావన, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. భక్తులందరికీ స్వామి వారి కృపతో ఆరోగ్యం, ఆనందం, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.

అలాగే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే గొప్ప వేదికలని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగంలో విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం




**కాకినాడ, పెన్ పవర్, జనవరి 6:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల (స్వయం ప్రతిపత్తి) ఫిషరీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి. ఈ. వి. ఎల్. నాయుడు తెలిపారు. కాకినాడలోని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల మత్స్య మరియు ఆక్వాకల్చర్ విభాగానికి చెందిన బీఎస్సీ ఫిషరీస్ తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం హైదరాబాద్‌కు చెందిన బయో ఫాక్టర్ కంపెనీ ఆధ్వర్యంలో రెండు రోజుల ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల మత్స్య మరియు ఆక్వాకల్చర్ విభాగం ఆవరణలోనే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బయోఫాక్టర్ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సైంటిస్ట్ డాక్టర్ కె. సుకుమార్, హెచ్. ఆర్. మేనేజర్ డాక్టర్ శరత్ భూషణ్ హాజరై విద్యార్థులకు శిక్షణ అందించారు. డాక్టర్ కె. సుకుమార్ రొయ్యలు, చేపల పెంపకంలో ఉపయోగించే ప్రోబయోటిక్స్, గ్రోత్ ప్రోమోటర్స్, మినరల్స్ ప్రాధాన్య తను శాస్త్రీయంగా వివరించి సాంకేతిక అవగాహన కల్పించారు. డాక్టర్ శరత్ భూషణ్ మార్కెటింగ్ లో అవసరమైన మెళుకువలు, సంస్థలో ఉద్యోగుల రోజువారీ విధులు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ రెండు రోజుల ఇండక్షన్ ప్రోగ్రాం మొత్తం మత్స్య మరియు ఆక్వాకల్చర్ విభాగాధిపతి డాక్టర్ కె. ఎన్. మూర్తి పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.

## సమాజంలో మార్పు మనతోనే మొదలవ్వాలి - హిందూ సమ్మేళనం



**కాట్రేనికోన పెన్ పవర్ జనవరి : 6:** డా,,బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన ఉప మండలంలో గెద్దనపల్లి గ్రామంలో కాషాయ శోభతో హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆర్ ఎస్ ఎస్ వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హిందూ సమాజమే స్వయంగా నిర్వహించుకున్న ఈ హిందూ సమ్మేళనంలో కాకర్లపూడి ప్రతాప్ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా విచ్చేసిన శృంగవృక్షం దత్త పీఠాధిపతి శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతీ స్వామిజీ మాట్లాడుతూ నేటి సమాజం భక్తితోపాటుగా ధర్మ ఆచరణ ధర్మ రక్షణ మీద కూడా దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రధాన వక్తగా బి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సమాజంలో అత్యవసరమైన సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, హిందూ కుటుంబ వ్యవస్థ, స్వదేశీ, పౌర విధులు వంటి ఐదు విషయాల్లో పరివర్తన కోసం సమాజమంతా కృషి చెయ్యాలని, సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అలవాటు చేయాలని. సామాజిక సమరసత హిందూ ధర్మంలో చాలా ముఖ్యమైన అంశం, కావున మనం కుల, ప్రాంత, ఆర్థిక తారతమ్యాలు విడిచి కృషి చేసి భారత మాతను విశ్వ గురువుగా నిలుపుకుందాం అని పిలుపునిచ్చారు. చి,,గొలకోటి సంస్కృతి నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంటుంది. కార్యక్రమ అనంతరం స్థానికి కులవృత్తులు వారిని స్వామీజీ చేతుల మీదుగా ఆత్మీయ సత్కారం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దంతులూరి సీతారామకృష్ణంరాజు గ్రంధి నానాజీ ఆకొండి మహేష్ కొప్పిశెట్టి మల్లికార్జున రావు పెన్మెత్స గోపాల కృష్ణం రాజు గొలకోటి వెంకట రెడ్డి ఇందుకూరి సూరిబాబు మల్లాడి రాధాకృష్ణ చెరుకు రామకృష్ణ కెటివి చిన్నబ్బాయి సినీనటులు పుష్పా సురేష్ బొంతు కనకారావు ఏలూరి రాంబాబు సలాది శ్రీనివాస రావు నంద్యాల నరసింహ స్వామి మట్టా సూరిబాబు మట్టా శివకుమార్ సత్తిబాబు రాజు సత్యవాడ సతీష్ మరియు అధిక సంఖ్యలో హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల సాంకేతిక ఆవిష్కరణలు "స్ట్రైడ్స్ 2026" నిర్వహణ




**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 6:** ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల కళాశాల టెక్నికల్ ఫెస్ట్ "స్ట్రైడ్స్ 2026"ను జనవరి 7 నుండి 9 వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, జనవరి 10, 2026వ తేదీన "సంక్రాంతి సంబరాలు" నిర్వహిస్తామని కళాశాల చైర్మన్ డా॥ పి. కృష్ణారావు తెలియజేసారు. వీటిలో భాగంగా 07-01-2026 వ తేదీన సి.ఎస్.ఇ. (డేటా సైన్స్) విభాగం వారి "ఇ-డాటమ్ 2026", సి.ఎస్.ఇ. (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్) విభాగం వారి "ఇ-ఆర్టిఫ్యాక్ట్ 2026", మెకానికల్ విభాగం వారి "ఎరుడైట్ 2026", 08-01-2026 వ తేదీన ఇ.సి.ఇ విభాగం వారి "ఇజైవ్ 2026", ఐ.టి మరియు సైబర్ సెక్యూరిటీ విభాగాల వారి "ఎమిట్రిక్స్ 2026", సివిల్ విభాగం వారి "ఎలెవెర్ 2026", 09-01-2026 వ తేదీన సి.ఎస్.ఇ విభాగం వారి "ఎప్రోజైన్ 2026", సి.ఎస్.ఇ. (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారి "ఇ-బిగ్నా 2026", ఇ.ఇ.ఇ విభాగం వారి "ఎక్స్ట్ 2026" లు, 10-01-2026వ తేదీన భోగి మంటలు / సంక్రాంతి సంబరాలు / కైట్ ఫెస్టివల్స్, రంగోలి, కాలేజ్ యాన్యువల్ డే & స్పోర్ట్స్ డే నిర్వహిస్తున్నారని మరియు ప్రతి రోజు కార్యక్రమాలలో భాగంగా మధ్నాహ్నం 2 గంవల నుండి 4 గం॥ ల వరకు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యలో విద్యార్థుల యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇటువంటి సాంకేతిక సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇందులో భాగంగా విద్యార్థులకు అనుభవజ్ఞులైన నిపుణులచే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ మరియు సైబర్ సెక్యూరిటీ వంటి వివిధ ప్రగతిశీల అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేసారు. ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు అందరూ ఉపయోగించుకుని తమ ప్రయోగాత్మక పరిజ్ఞానాన్ని ఇతర విద్యార్థులతో పంచుకుంటూ, పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "పెన్నాడ శివ సత్య ప్రసాద్ "కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, పెన్ పవర్, జనవరి, 6:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న " పెన్నాడ శివ సత్య ప్రసాద్" సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఒరిస్సా నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో. ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంచూరియన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెం ట్ భువనేశ్వర్ కు చెందిన డా. సస్మిత కుమారి నాయక్ మరియు ఆదిత్య యూనివర్సిటీ కి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. ఎం. వంశీ కృష్ణ నేతృత్వంలోని " పెన్నాడ శివ సత్య ప్రసాద్" సమర్పించిన "థీసిస్ శీర్షిక: "హైబ్రిడ్ మెషిన్ లెర్నింగ్ అప్రోచ్చేస్ ఫర్ ఇన్ సైడర్ థ్రెట్ డిటెక్షన్ యూజింగ్ బిహేవియరల్ అండ్ జెనెరేటివ్ లేటెంట్ ఫీచర్స్ " అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా. పెన్నాడ శివ సత్య ప్రసాద్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ . డాక్టర్ ఎం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం. బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా. ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా. రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి. సురేష్, విభాగాధిపతి. డా. ఎం. రాజబాబు మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా. పెన్నాడ శివ సత్య ప్రసాద్ కి అభినందనలు తెలిపారు.

## ఏపిలిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు ను సత్కరించిన టిడిపి నాయకులు



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్, గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యాలరావు ను కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ అయినవిల్లి మండలం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేదునూరి నాని, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మంద రాజేష్, నందేపు రమణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసారు.

# విగ్రహం పేరుతో రాజకీయం మానుకోవాలి

* కూటమి నాయకులపై వైఎస్ఆర్సిపి నేతల తీవ్ర విమర్శలు
* కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధికార ప్రతినిధి కప్పల శ్రీ ధర్



**రావులపాలెం, పెన్ పవర్ జనవరి6:** రావులపాలెం ఎస్సీ కమిటీ హాలు వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోనసీమ జిల్లా వైయస్సార్ అధికార ప్రతినిధి కప్పల శ్రీధర్ మాట్లాడుతూ విగ్రహాల పేరుతో రాజకీయం చేస్తూ కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను కూటమి నాయకులు మానుకోవాలని తెలిపారు. దళితులుకాపుల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని హెచ్చరించారు. దళితుల పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం దురదృష్టకరమని, ఇప్పటికైనా దళితు నాయకులు వాస్తవాలను తెలుసుకుని కళ్ళు తెరవాలని సూచించారు. దళితుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన నాయకుడు చిర్ల జగ్గి రెడ్డి నని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. సమాజంలో శాంతి, ఐక్యతే ప్రజల ఆకాంక్ష అని, దాన్ని భంగం చేసే వ్యాఖ్యలు తగవని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోనాల రాజు మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయలు కర్ణాటక రాజులని తెలిపారు. ఆయన అల్లుడు కాపు కులానికి చెందినవాడని పేర్కొంటూ, ఆ కారణంతో విగ్రహం ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత కాపు నాయకుడి విగ్రహం పెట్టుకోవాలి గానీ శ్రీకృష్ణదేవరాయల విగ్రహం పెట్టడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. అలాగే నాలుగు రోడ్ల కూడలిలో విగ్రహం ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాపు సోదరులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. డిసెంబర్ 31న రావులపాలెంలో జరిగిన శ్రీకృష్ణదేవరాయల విగ్రహ వ్యవహారంలో సరిపెల్ల రాజేష్ చేసిన వ్యాఖ్యలపై రావులపాలెం పట్టణ అధ్యక్షులు శాఖ కిరణ్ తీవ్రంగా స్పందించారు. మా నాయకుడు చిర్ల జగ్గి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, “దమ్ముధైర్యం ఉంటే రావులపాలెం వచ్చి మాట్లాడాలి” అంటూ రాజేష్‌కు సూటిగా సవాల్ విసిరారు. అదే విధంగా, కోనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ప్రతినిధి ఇసకపట్ల సునీల్ మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయల విగ్రహ వ్యవహారంలో దళితులపై అన్యాయంగా కేసులు నమోదు చేయడం ఏమిటని మీడియా సమక్షంలో ప్రశ్నించారు. దళితులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో దళిత సోదరులు నాయకులు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమలాపురం మున్సిపాలిటీకి సెలెక్షన్ గ్రేడ్ హోదా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమలాపురం, పెన్ పవర్ జనవరి 6:**
డా. బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం మున్సిపాలిటీని ఫస్ట్ గ్రేడ్ నుంచి సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ అప్‌గ్రేడేషన్‌తో అమలాపురం పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు, మెరుగైన మౌలిక వసతులు, పరిపాలనా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని అధికారులు తెలిపారు. పట్టణాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు తదితర రంగాల్లో వేగవంతమైన అభివృద్ధికి ఈ నిర్ణయం దోహదపడనుందని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో అమలాపురం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఇది పట్టణ ప్రగతికి కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## ముదునూరిని కలసిన ఒమ్మంగి వైసిపి నాయకులు.



**ప్రత్తిపాడు /కిర్లంపూడి, పెన్ పవర్, జనవరి 6:** ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజును ధర్మవరం ఆయన నివాసంలో ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామానికి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మురళీరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా, రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ అంకుటిత దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒమ్మంగి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మన్యంవారిపాలెంలో వైసీపీ గ్రామసభ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** మాజీ మంత్రి, జగ్గంపేట వైసిపి ఇంచార్జ్ తోట నరసింహం, తోట శ్రీ రాంజీ ఆదేశాల మేరకు మంగళవారం జగ్గంపేట మండలం మన్యంవారిపాలెం గ్రామంలో గ్రామ అబ్జర్వర్ వరుపుల సూరిబాబు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వరుపుల సూరిబాబు మాట్లాడుతూ వైసిపి కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. గ్రామ కమిటీలలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పించాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా పాల్గొని మాట్లాడారు. మన్యవారిపాలెం గ్రామానికి వరుపుల సూరిబాబును అబ్జర్వర్ గా తోట నరసింహం, రాంజీ నియమించారన్నారు. సూరిబాబు నేతృత్వంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి 2029లో తోట నరసింహంను అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోట్రు వీర్రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాది కృష్ణ, దేవర రామకృష్ణ, నక్క రామకృష్ణ, జాబు బాబురావు, వర్రి సత్తిబాబు, బొడ్డు సత్తిబాబు, పిల్ల మహేశ్వరరావు, పోట్రు వెంకటేశ్వర్లు, నక్క నాగార్జున, దంద్రు వెంకన్న తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముగ్గురు ముద్దాయిలకు జైలు శిక్ష

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** దొంగతనం కేసులో ముగ్గురు ముద్దాయిలకు జైలు శిక్ష విధించినట్లు జగ్గం పేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ఓ ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడిన గుడ్ల సతీష్, తమ్మిశెట్టి సాయి, బొండపల్లి అచ్యుత సతీష్ ను పోలీసులు అరెస్టుచేశారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సీఐ వైఆర్ కె, ఎస్ఐ టి.రఘునాధరావు కేసు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం పెద్దాపురం కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి దేవిరత్నకుమారి కేసు విచారణ నిర్వహించి ముగ్గురు ముద్దాయిలకు 12 నెలల పాటు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు.

## ముగ్గురు పేకాటరాయుళ్ల అరెస్టు

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** మండలంలోని గొల్లలగుంట గ్రామ శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో మంగళవారం జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5020 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేశారు. జగ్గంపేట మండల గ్రామాల్లో ఎక్కడైనా పేకాట, గుండాట, కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ రఘునాధరావు హెచ్చరించారు.



## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.



* మండల వ్యవసాయ శాఖ అధికారిని జోకా అమృత.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు :పెన్ పవర్, జనవరి 6:** ఎరువుల డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రత్తిపాడు మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృత హెచ్చరించారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం వ్యవసాయ శాఖ ఉన్నత అధికారుల సూచనల మేరకు మంగళవారం ప్రత్తిపాడు మండలం శరభవరం, గజ్జనపూడి,చింతలూరు గ్రామాలలో హోల్ సేల్ ఎరువుల డీలర్ షాపులు, రిటైల్ ఎరువుల షాపులను జోకా అమృత ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా యూరియా ఎరువులను ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే విక్రయించాలని
ఎవరైనా ఎక్కువ ధరలకు అమ్మినయెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జోకా అమృత డీలర్లకు తెలియజేసారు. ఆయా షాపులలో ఉన్న భౌతిక నిల్వలను తనిఖీ చేసి డీలర్ వద్ద ఉన్న ఎరువులు, పురుగుమందులుకి సంబంధించి ప్రస్తుతం స్టాక్ వాటి ధరలు రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డు నందు ప్రతి రోజు అప్డేట్ చేస్తూ ఉండాలని తెలిజేశారు. అదే విధంగా రైతు సోదరులు అందరూ కూడా ప్రభుత్వం పంపిణీ చేసిన యూరియా కార్డుల ద్వారానే యూరియా బస్తాలు కొనుగోలు చేయాలని,డీలర్ వద్ద కొనుగోలు చేసిన వాటికి తప్పకుండా తగిన బిల్లులను తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కూనవరం మేజర్ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేయాలి

* నూతన డిపిఓకు సీపీఎం నాయకుడు కొక్కెరపాటి రవీంద్ర వినతి



**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 06** :కూనవరం మేజర్ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగంపై ఇకనైనా సమగ్ర విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు కొక్కెరపాటి రవీంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలవరం జిల్లా నూతన డిపిఓ కోటేశ్వరరావు కి రంపచోడవరం లో ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ కూనవరం మేజర్ పంచాయతీలో కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం అన్యాయమన్నారు. గతంలో జరిగిన ఎంక్వయిరీలో రికార్డుల పరిశీలనలో సుమారు 50 లక్షల రూపాయలకు పైగా పంచాయతీ నిధులు స్వాహా అయినట్లు తేలినా, సంబంధిత అధికారులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు.
దీనికి స్పందించిన డిపిఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ కూనవరం మేజర్ పంచాయతీ వ్యవహారంపై మరొక ఎంక్వయిరీ కమిటీని నియమించినట్లు తెలిపారు. సోమవారం జరగాల్సిన ఫైల్ వెరిఫికేషన్ ఎంక్వయిరీ వాయిదా పడినప్పటికీ, ఈసారి జరిగే విచారణలో తప్పకుండా అవినీతి అంశాలను నిర్ధారించి, బాధ్యులపై ఉన్నతాధికారుల ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రవీంద్ర వెల్లడించారు. అవినీతిపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్ ద్వారా ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్‌పై వాహనదారులకు అవగాహన

* ఇంద్రపాలెం బ్రిడ్జ్ వద్ద ట్రాఫిక్ పోలీసుల కార్యక్రమం



**కాకినాడ,పెన్ పవర్ ,జనవరి 6:** కాకినాడ పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ద్వారా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వాహనదారులపై ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ–చలాన్ ఫైన్లు విధించబడతాయని కాకినాడ ట్రాఫిక్ పోలీసులు వాహన దారుల కు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు మంగళవారం ఇంద్రపాలెం బ్రిడ్జ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ జంక్షన్‌లో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఆటోమేటిక్‌గా ఈ–చలాన్ ఫైన్లు జారీ అవుతాయని,వాటి వివరాలు వాహనదారుల మొబైల్ ఫోన్‌కు ఎస్ఎంఎస్ రూపంలో అందుతాయ ని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ,రెడ్ సిగ్నల్పడినప్పుడు స్టాప్ లైన్ వెనుకనే వాహనాలు ఆపాలనీ సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. అదేవిధంగా రాష్ అండ్ నెగ్లిజెన్స్‌గా డ్రైవింగ్ చేయడం, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం నిషేధమని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని వాహనదారులు,పాదచారులు హర్షధ్వానాలతో స్వాగతించి కాకినాడ పోలీసులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్–1 ఇన్‌స్పెక్టర్ ఎన్. రమేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం....

* ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గండేపల్లి పెన్ పవర్ జనవరి 6:** రైతుల సంక్షేమమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మంగళవారం గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన మాభూమి, మాహక్కు నూతన పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. సర్పంచ్ శిలామంతుల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరి చేసి నూతనంగా పాసు పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జగన్ తన బొమ్మలను తన పథకాలను పాస్ పుస్తకాలపై వేసి ప్రజలను మభ్య పెట్టాలని చూసారని కానీ చంద్రబాబు పాస్ పుస్తకాలపై రైతుల కు అవసరమైన అన్ని అంశాలను పాస్ పుస్తకాల్లో ముద్రించి రైతులకు మేలు చేశారని తాళ్లూరులో పలువురి రైతుల భూములు పాస్ పుస్తకాల్లోకి తమ భూములు పూర్తిగా నమోదు అవ్వకపోవడంతో ఎమ్మెల్యేకు తెలియపరిచారు. వెంటనే ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించి ఈ గ్రామంలో ఇంకా రీ సర్వే అవ్వలేదని కాబట్టి రైతుల భూములు పూర్తిగా నమోదైన పాస్ పుస్తకాలు పంపిణీ చేసి తప్పులు ఉన్న పాస్ పుస్తకాలకు మళ్లీ రీ సర్వే చేసి రైతులకు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన రావు, కుంచే రాజా, అడబాల భాస్కర రావు, సర్పంచ్ ఎస్ వీరబాబు, సొసైటీ చైర్మన్ లు కంటిపూడి సత్యనారాయణ, దిడ్డి చిన్న శ్రీను, యర్రంశెట్టి బాబ్జి, దాపర్తి సీతారామయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకవిల్లి రాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఇజ్జినరాంబాబు, అడబాల ఆంజనేయులు, పాలచర్ల సత్యనారాయణ, పి. వెంకటేశ్వరరావు, కోంద్రు అప్పలరాజు, మద్దిపాటి రాంబాబు, ముంద్రు వాసు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## కొర్లపాటివారి పాలెం లో ఆధ్యాత్మిక శోభ వైభవంగా 28వ లక్ష తులసి పూజ



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6:** స్థానిక కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి 28 వ లక్ష తులసి పూజా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ స్వామివారి కి ఉదయం నుండి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలచే సమూహిక పూజలు నిర్వహించారు.

స్వామివారికి వైఖానస ఆగమము ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ పాణంగిపల్లి నరసింహాచార్యులు పర్యవేక్షణలో కపిలేశ్వరపురం వాస్తవ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ
ఉగాది అవార్డు గ్రహీత, వైఖానస శిరోమణి సహస్రాధిక ప్రతిష్టాపనాచార్యులైన శ్రీమాన్ పెద్దింటి వెంకటలక్ష్మి నరసింహాచార్యులు బ్రహ్మత్వమున శ్రీ స్వామివారికి వైఖాసన ఆగమోక్త ప్రకారముగా
లక్షతులసి పూజా మహోత్సవము జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జ్యోతి స్వరూప అయ్యప్ప సమాజ టేకిశెట్టిపాలెం వారిచే భక్తి గీతాలను ఆలపించారు. ఆలయప్రాంగణంలో భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పోషకాహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి

* ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి



**గంగవరం, పెన్ పవర్, జనవరి 6 :**పాత గంగవరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు అందజేస్తున్న పోషకాహార నాణ్యతను ఆయన పరిశీలించారు.గర్భిణీలకు అందిస్తున్న చిక్కీలు, వేరుశనగ అచ్చులు పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి వర్కర్‌కు సూచించారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసిన గర్భిణీలు, బాలింతల వివరాలను అంగన్వాడి టీచర్ ఆయనకు వివరించారు.అంగన్వాడి కేంద్ర నిర్వహణ సంతృప్తికరంగా ఉందని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని ఆయన అన్నారు. ఆయన వెంట అంగన్వాడి కార్యకర్త కటాక్షం ఉన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గింపు దేశంలోనే తొలిసారి

* అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
* ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి



**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్ ,జనవరి 6:**విద్యుత్ వినియోగదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని హామీ ఇచ్చి సుమారు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ :32 వేల కోట్లు భారం ప్రజలపై వేసినట్లు తెలిపారు.ఇలా 1.29 లక్షల కోట్లు రూపాయలు అప్పులు మిగిల్చినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం యూనిట్ కి 13 పైసలు తగ్గించినట్లు తెలిపారు. జగన్ రెడ్డి హయాంలో అక్వా రైతులకు యూనిట్ కి రూ.:3.50 కి సరఫరా చేస్తే కూటమి ప్రభుత్వం దానిని రూ. 1.50 కి సరఫరా చేస్తుందన్నారు. అలాగే వైకాపా ప్రభుత్వం విద్యుత్ డిస్కమ్ లనుండి యూనిట్ రూ :5.19 కొనుగోలు చేస్తే కూటమి ప్రభుత్వం యూనిట్ ను కేవలం రూ :4.70 లకు కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.అలాగే ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారులకు ఉచిత సోలార్ రూఫ్ టాఫ్ తో సోలార్ విద్యుత్ వినియోగం పై చైతన్యం చేస్తూ ప్రోత్సహం చేస్తున్నదని పేర్కొన్నారు. బీసీ వర్గాలు వారికి కేంద్రం ప్రభుత్వం అమలు చేసే సబ్సిడీ తో పాటు కూటమి ప్రభుత్వం రూ: 20,000/- రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు.ఇలా విద్యుత్ వినియోగదారుల పై పడే ట్రూ ఆఫ్ భారాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కోట్లు రూపాయలు భారాన్ని ప్రజలపై పడకుండా చేసిన ఘనత కూటమి సర్కార్ కే చెల్లిందన్నారు. ఇలా విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలు చేసి ప్రజలపై భారాన్ని తగ్గించిన చరిత్ర కూటమిదే అన్నారు. సోలార్, పవన్ విద్యుత్ వినియోగం ఏర్పాటు పై ముందుకు సాగుతున్నారు. ఇలా విద్యుత్ వినియోగం పై గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేస్తుందని ఇలాంటి చరిత్ర దేశంలోనే తొలిసారి అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే చెల్లిందని ప్రకటన ద్వారా తెలిపారు.

## యాజమాన్య పద్ధతులపై అవగాహన



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:6:**రైతులకు అపరాలు, మొక్కజొన్న పంటల్లో సాగు యాజమాన్య పద్ధతులపై రైతులకు మంగళ వారం అవగాహన కల్పించారు. మండలంలోని రాపాక గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారి గౌరీదేవి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పంటలపై నానో యూరియా, నానో డిఎపి వాడకం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు. చీడ, పీడల నుంచి పంటను కాపాడుకునేందుకు సరైన మందులు పిచికారి చేయాలని భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని వరి మొక్కజొన్న పంటలపై ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జయ రామలక్ష్మి, సైంటిస్ట్ లు ఏఈవో గురు ప్రియ, వివిఎ ప్రవీణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శించే అర్హత వైసిపి నేతలకు లేదు.

* ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్
* 66 మంది లబ్ధిదారులకు 36,39,799 రూపాయల చెక్కులు పంపిణీ.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 06.** ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నిబద్ధతతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత వైసిపి నేతలకు లేదని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 66 మంది లబ్ధిదారులకు 36,39,799 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం రూ. 4,27,04,181 లు సీఎం సహాయనిధి ద్వారా అందజేశామని తెలిపారు. తమ హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా వైసిపి నేతలు కేవలం ప్రజాధనాన్ని దోచుకోవడానికి మాత్రమే పరిమిత మయ్యారని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన అందరికీ సీఎం సహాయనిధి అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి,అడపా ప్రసాద్, పుల్లా బాబి, జడ్పిటిసి, ముత్యాల ఆంజనేయులు, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మద్యం వినియోగం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం




ఎక్సైజ్ శాఖ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 6:**మద్యాన్ని ఆదాయ వనరుగా కాకుండా దశలవారీగా మద్యం వినియోగాన్ని తగ్గించే సామాజిక బాధ్యత కలిగిన శాఖగా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ శాఖను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.
మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ వార్షిక క్యాలెండర్‌ను అధికారులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న మద్యం పాలసీకి పొరుగు రాష్ట్రాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయన్నారు. బెల్ట్ షాపులని సమర్థవంతంగా నియంత్రించాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి అక్రమ మద్యం సరఫరా, నాటు సారా తయారీ ముడి సరుకు స్పాట్లను కట్టడి చేయాలని ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కేసులు నమోదకు వెనుకాడవద్దని స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యం సరఫరా విధానం లో కాకినాడలో 13 రకాల పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. నాటు సారా తయారీ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇప్పటికే 14 మందిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేశామన్నారు. . మద్య వల్ల అనారోగ్యనికి లోనయ్యే వారి సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా తగ్గిందన్నారు. గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ రెండు శాఖలగా విడదీసిందని, తమ ప్రభుత్వం ఒకే శాఖ గా మార్చమన్నారు. మెరుగైన పనితీరు చూపాలని ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడీ లిక్కర్ వినియోగాన్ని దాదాపు 90 శాతం వరకు అరికట్టడం అభినందనీయమన్నారు. ఐడీ లిక్కర్ వ్యాపారాన్ని జీవనోపాధిగా భావించిన వారికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు.ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై. చైతన్య మురళీ, సహాయ కమిషనర్ సీ.హెచ్. రేణుక, జిల్లా ఎక్సైజ్ అధికారులు తూర్పు గోదావరి జిల్లా సీ.హెచ్. లావణ్య, కాకినాడ జిల్లా ఏం. కృష్ణ కుమారి, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్.కె.వి.డి. ప్రసాద్‌తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మంత్రి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోండి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 6;** ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలను తెలుసుకోవాలని రాచన్నగూడెం వైద్యాధికారి సిహెచ్ చైతన్య అనిల్ కుమార్ సూచించారు. మంగళవారం రాచన్న గూడెం పి హెచ్ సి లో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామాలలో తిరిగి వైద్య సేవలను అందించాలని అన్నారు. ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపీహెచ్ కే. సోమమ్మా ఎంపీహెయో బి వెంకన్నబాబు ఆసుపత్రి సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వేల హెక్టార్లలో వెదురు అభివృద్ధికి చర్యలు

**గిరిజన మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**



**రంపచోడవరం,పెన్ పవర్, జనవరి 6 :**ఏజెన్సీ ప్రాంతంలో వేల హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజన రైతులు వెదురు సాగు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రభుత్వం తగు చర్యలు చేపడుతోందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్, పోలవరం జిల్లా రంపచోడవరం ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తెలిపారు.
మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ టీంతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, డీఎఫ్‌వోలు రవీంద్రనాథ్ రెడ్డి, శివకుమార్ గంగల్, సబ్ డీఎఫ్‌వోలు టి.అనూష, జేవీ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన మహిళలు వెదురు అభివృద్ధి ద్వారా స్థిర ఆదాయం పొందేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు కలిగిన భూములు, ప్రైవేట్ భూములు, గిరిజన కమ్యూనిటీ భూముల్లో వేల హెక్టార్లలో వెదురు ప్లాంటేషన్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫారెస్ట్, హార్టికల్చర్, అగ్రికల్చర్ శాఖల సమన్వయంతో వెదురు అభివృద్ధి జరగాలని సూచించారు. మధ్యప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో గిరిజన భూముల్లో వెదురు సాగు ఎలా అమలవుతున్నదీ అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన గ్రామాల్లో వెదురు అభివృద్ధికి కమిటీల ఏర్పాటు, పీసా గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయాలని తెలిపారు.వెదురు మార్కెటింగ్ విధానం, తయారీ ఉత్పత్తులు, ముడి పదార్థం డంపింగ్ కేంద్రాలు, కటింగ్‌కు వచ్చే కాల పరిమితి, విఎస్ఎస్‌ల ద్వారా వచ్చే ఆదాయం, కమ్యూనిటీ ఫారెస్ట్ పరిధిలోని భూమి విస్తీర్ణంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెదురు ద్వారా ఫర్నిచర్ వంటి ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు.అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ మంగళదీప్, జాన్స్ బ్యాంబో ప్రతినిధులు వెదురు ఉత్పత్తులపై కలెక్టర్‌కు వివరించారు.వెదురు ద్వారా వచ్చే ఆదాయంలో కొంత మొత్తాన్ని పంచాయతీలకు చలానా రూపంలో కేటాయిస్తే గ్రామాభివృద్ధికి ఉపయోగపడుతుందని సూచించారు. వెదురు ప్లాంటేషన్ ప్రాంతాల మ్యాపులు తయారు చేయాలని, కటింగ్ అనంతరం రహదారులకు సమీపంలో డిపోలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఓ దేవాదానం, ఏడీఏ రామ్మోహన్ రావు, ఏపీడీలు శ్రీనివాస్ విశ్వనాథ్, దేగలయ్య, ఐఎస్‌బీ స్టేట్ లీడర్ హేమంత్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు కొండలరావు, ఎస్కే ఏకే ఆజాద్, కన్సల్టెంట్ స్వాతి, కోఆర్డినేటర్లు సత్యప్రసాద్, భార్గవ్, హారిక, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తడిపొడి చెత్త సేకరణలో జిల్లాకు ఆదర్శం



**పెన్ పవర్, ఉంగుటూరు జనవరి 06**
బాదంపూడి పంచాయతీకి ఏలూరు జిల్లాలో నంబర్1 గుర్తింపులిలి స్వచ్ఛ భారత్ అభియాన్ స్ఫూర్తిని అక్షరాలా ఆచరణలో పెట్టి చూపిస్తూ ఏలూరు జిల్లాలోని బాదంపూడి గ్రామ పంచాయతీ జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని దక్కించుకుని ఆదర్శంగా నిలిచింది. ముఖ్యంగా తడిపొడి చెత్తను వేరు చేసి సేకరించడంలో బాదంపూడి పంచాయతీ కనబరిచిన అద్భుతమైన పనితీరుకు జిల్లా యంత్రాంగం ప్రశంసలు కురిపిస్తోంది.
బాదంపూడి గ్రామం మొత్తం 2036 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉండగా, గ్రామ జనాభా 4148. వీరిలో 2071 మంది పురుషులు, 2077 మంది మహిళలు ఉన్నారు. గ్రామంలో మొత్తం 3019 మంది ఓటర్లు ఉన్నారు. ఇంత విస్తృతమైన గ్రామంలో పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా చేపట్టి జిల్లాలోనే నంబర్1గా నిలవడం విశేషంగా చెప్పుకోవచ్చు.
సమర్థవంతమైన నిర్వహణకు నిదర్శనం
బాదంపూడి సర్పంచ్, పంచాయతీ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్తుల సమన్వయంతో తడిపొడి చెత్త సేకరణ ప్రక్రియను పటిష్టంగా అమలు చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి రోజువారీగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరించే విధానం దాదాపు 100 శాతం విజయవంతంగా కొనసాగుతోంది. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి అందించడంలో గ్రామస్తులు చూపిన చొరవే ఈ విజయానికి ప్రధాన కారణంగా నిలిచింది.
సంపద కేంద్రం కీలక పాత్ర
గ్రామంలో ఏర్పాటు చేసిన 'సంపద కేంద్రం' సేకరించిన చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాసెస్ చేస్తూ సమర్థవంతంగా పనిచేస్తోంది. తడి చెత్తను కంపోస్ట్‌గా మార్చడం, పొడి చెత్తను రీసైక్లింగ్‌కు పంపించడం ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకూ బాదంపూడి పంచాయతీ తోడ్పడుతోంది.
ఇతర పంచాయతీలకు మార్గదర్శకం
బాదంపూడి పంచాయతీ సాధించిన ఈ ఘనత ఇతర గ్రామ పంచాయతీలకు మార్గదర్శకంగా నిలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంత కీలకమో బాదంపూడి మరోసారి నిరూపించిందని ప్రశంసించారు.

## జగన్నాధపురంలో ఉరుసు దర్గా ఉత్సవాల్లో పాల్గొన్న వడ్డీ రఘురాం నాయుడు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 06.**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం రూరల్ మండలం జగన్నాధపురం గ్రామంలో సోమవారం వైసీపీ రాష్ట్ర రైతు విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డీ రఘురాం నాయుడు పర్యటించారు ముందుగా మూడు రోజులు పాటు జరిగే ఉరుసు దర్గా ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రార్థన మందిరంలో మత పెద్దలు ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా వడ్డీ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా మన సమాజంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ ప్రజలందరూ పాల్గొనాలని తద్వారా స్నేహభావం పెంపొందడంతో పాటు చక్కటి సమాజాన్ని తీర్చిదిద్దిన వాళ్ళం అవుతామని అన్నారు మన దేశం భిన్నత్వంలో ఏకత్వం అని మతసామరస్యాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు అనంతరం జగన్నాధపురం ఎంపీటీసీ నార్ని రవికాంత నాగేశ్వరరావు గృహానికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావును పరామర్శించారు వారికి ధైర్యం చెప్పారు.
ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీను,మాకరాజు సతీష్, చిట్టూరి బాపన్న. పొన్నుకుమాటి బాపిరాజు. తంబాబత్తుల సత్యనారాయణ వల్లభని పాపారావు. పొట్టూరి నాగరాజు. నీలం నరసింహమూర్తి. సత్యాల సీతయ్య ,సబ్బితి బ్రహ్మయ్య,కొండూబోయిన కృపావరం,కొనకళ్ల వెంకటేష్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపట్ల పూర్తి బాధ్యతగా పనిచేస్తున్నాం : ఎమ్మెల్యే బొలిశెట్టి

* ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 06.**ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తి బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం,ఆరుళ్ళ, నందమూరు గ్రామాలలో మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, అధికారులతో కలిసి సమస్యలను పరిష్కారించే విధంగా అధికారులకు సూచించారు. జగన్నాథపురం గ్రామంలో జల జీవన్ మిషన్ ద్వారా కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఓ. హెచ్. ఎస్.ఆర్. 150 లీటర్ల సామర్థ్యంగల రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ఎలాంటి అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఎంతో బాధ్యతాయుతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాకుండా, భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. గతంలో రైతుల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా రైతుల ఆస్తులపై జగన్ ఫోటోలు ముద్రించి ప్రచార యావతో కోట్లాది ప్రజాధనాన్ని వృధా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతుల గౌరవం నిలబెట్టే విధంగా ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజలు గమనించాలని, గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసాన్ని గుర్తించాలని అన్నారు. మంచి చేస్తే ప్రభుత్వంపై వైసీపీ నాయకులు బురదజల్లే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో పాటు, తన సొంత డబ్బును కూడా వెచ్చించి ఎమ్మెల్యే శ్రీనివాస్ నిరంతరం ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. బొలిశెట్టిని అందరూ ప్రోత్సహించాలని అండగా నిలబడాలని తాతాజీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీల్ కుమార్, ప్రభుత్వ అధికారులు, అడపా ప్రసాద్, పుల్లా బాబి, జడ్పిటిసి, ముత్యాల ఆంజనేయులు, ఉండ్రాజు వరకు చంద్రిక, చాపల రమేష్, చేపల మంగాబాయ్,చెరుకూరి సోమశేఖర్,పాలూరి వెంకటేశ్వరరావు, వాడపల్లి సుబ్బరాజు, ములగాల శివ,కూటమి నాయకులు పాల్గొన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## న్యాయ సేవాధికార సంస్థ జోక్యంతో రూ.11 లక్షల పెన్షన్ బకాయిలు విడుదల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 6:**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం సమర్థవంతమైన జోక్యంతో ఒక బాధితురాలికి న్యాయం లభించిన సంఘటన విజయగాథగా నిలిచింది. మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజమహేంద్రవరం చైర్మన్ గంథం సునీత, కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి కు కుమారి పి. పద్మావతి మంగళవారం జిల్లా కోర్టు లో కలిసి ధన్యవాదములు తెలియజేశారు. కుమారి పి. పద్మావతి పి.ఎల్.సి. నెంబరు 1130/2022 నందు దాఖలు చేసిన అర్జీ మేరకు, ఆమెకు రావలసిన డిపెండెంట్ పెన్షన్ బకాయిలు రూ.11,09,637/- (పదకొండు లక్షల తొమ్మిది వేల ఆరు వందల ముప్పై ఏడు రూపాయలు) 02 జనవరి 2026 న ఆమె బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు. అదేవిధంగా నెలవారీగా రూ.14,000/- పెన్షన్ మంజూరు కావడంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. కుమారి పి. పద్మావతి తండ్రి రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తూ మరణించగా, ఆయన పెన్షన్ ఆమె తల్లికి అందేది. అనంతరం 2015లో తల్లి మరణించడంతో, పద్మావతికి రావలసిన డిపెండెంట్ పెన్షన్ బకాయిలు నెలవారీ పెన్షన్ మంజూరు కాకుండా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కు చెందిన అడ్వకేట్ తూము కళ్యాణం దొర ద్వారా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ని ఆశ్రయించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సంబంధిత శాఖ అధికారులను పిలిపించి విచారణ చేపట్టి, పద్మావతికి చట్టబద్ధంగా రావలసిన పెన్షన్ బకాయిలు మరియు నెలవారీ పెన్షన్ మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంది. ఈ న్యాయ సహకారంతో బాధితురాలికి తక్షణమే న్యాయం లభించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుమారి పి. పద్మావతి, తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గంథం సునీత గారికి, కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి కి ధన్యవాదములు తెలియజేశారు.

## సంగీత నృత్య పాఠశాల ప్రధమ ప్రిన్సిపాల్ కె.వి. రంగనాయకమ్మ కి చిరు సత్కారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 6**

రాకా సాంస్కృతిక సంస్థ, ఎస్పీ బాలు సాంస్కృతిక మందిరం లో సోమవారం విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాల ప్రథమ ప్రిన్సిపాల్ గా పనిచేసిన శ్రీమతి కె.వి. రంగనాయకమ్మ కి చిరు సత్కారం చేయడం జరిగింది. వారితోపాటు వేదాంతం శ్రీనివాసన్ కూడా విచ్చేయడం సంతోషం కలిగింది. ఆనాటి సంగీత కళాశాల వైభవాన్ని శ్రీనార్ని కేదారేశ్వరుడు చేసిన కళా సేవను, గుర్తు చేసుకున్నారు. కేదారేశ్వరుడు త్యాగానికి రుణపడి ఉంటానని నాటి విద్యార్థులు ఎంతో నిబద్ధతతో సంగీతం నేర్చుకునే వారిని స్వర్ణోత్సవాల సందర్భంగా తిలకించే అవకాశం కలిగిందన్నారు. నార్నికేదారేశ్వరుడు ప్రత్యేక సంచిక విడుదల సందర్భంగా తప్పక వస్తానని తెలియజేశారు. ఇరువురికి మంచి గౌరవించడం స్ఫూర్తినిచ్చిందని తెలియజేశారు

## పోలవరం ఇంటి స్ట్రక్చర్ జమ కానీ ఏపీజీవీబీ ఖాతాదారుల్లో ఆందోళన....



-నిర్వాసితుల భయాన్ని పిఓ శుభం నోక్వల్ కు వివరించిన ఎడవల్లి భాస్కర్

**కూనవరం,పెన్ పవర్,జనవరి 6.**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు (ఏపీజీవీబీ) ఖాతాదారులకు పోలవరం ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యూ సుమారు 200 మంది నిర్వాసితుకి కూనవరం మండలంలోని కూనవరం, టేకులబోరు,పంద్రాజుపల్లి,టేకుబాకా,కుళ్ళపాడు గ్రామాలలోని ప్రజలకు స్ట్రక్చర్ వ్యాల్యూ వారివారి ఖాతాలో జమ కాకపోవడంతో నిర్వాసిత ప్రజల్లో ఆందోళన మొదలైంది.నిర్వాసితులు తెలుగుదేశం మండల అధ్యక్షుడు ఎడవల్లి భాస్కరరావు వద్దకు వెళ్లి స్ట్రక్చర్ వ్యాల్యూ పడలేదని వారి బాధను తెలిపారు.చింతూరు ఐటీడీఏ పీవో శుభం నోక్వల్ వద్దకు ఇంటి స్ట్రక్చర్ వ్యాల్యూ జమ కాని వారిని,ఆర్ అండ్ ఆర్ కు అర్హులైన వారి పేర్లు పిడిఎఫ్ లో రాలేదని, 18సం నిండి ఆర్ అండ్ ఆర్ కు అర్హులైన యువతీ,యువకుల పేర్లు రాకపోవడంతో ప్రాజెక్టుకు సర్వం త్యాగం చేస్తున్న నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారని భాస్కరరావు వివరించారు. చరవాణితో రాజమహేంద్రవరం పోలవరం ప్రాజెక్ట్ కమిషనర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధవలేశ్వరం వారితో ఏపీజీవీబీ ఆర్ఎం, కూనవరం ఎస్ డి సి తో సుమారు 50 నిమిషాలు మాట్లాడి నిర్వాసితులు పడుతున్న భయాన్ని, ఆందోళనను వివరించారు.తెలుగు ప్రజలకు పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ లోపు ఇంటి స్ట్రక్చర్ వేల్యూ వారి ఖాతాలో జమ అవ్వాలని అన్నారు.పిఓ మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని త్వరలోనే మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు,మడకం చిన్ని బట్టు భాస్కరరావు,సోడే ముత్తయ్య,ఇంటి స్ట్రక్చర్ జమ కాని బాధితులు పాల్గొన్నారు.

## నగరంలో 46వ డివిజన్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శంఖుస్థాపన



**రాజమహేంద్రవరం పెన్ పవర్, జనవరి 6 :**అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ 46వ డివిజన్ ఆనంద్ నగర్ డౌన్ లో సుమారు రూ. 32 లక్షల విలువైన పలు అభివృద్ధి లకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల తరపున నిస్వార్థంగా పని చేస్తోందన్నారు. 46వ డివిజన్లో ప్రారంభించిన రూ. 32 లక్షల పనులతో కలిపి మొత్తం రూ. 85 లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మరో రూ. 10 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైన్లు, హౌసింగ్ సదుపాయాలను పుష్కరాల ముందు పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గతంలో నిలిచిపోయిన పట్టాలకు కూటమి ప్రభుత్వం చట్టబద్ధతనిచ్చి ప్రజలకు మేలు చేస్తుందన్నారు. నగర అభివృద్ధి రాజకీయాలకతీతం గా ప్రజలతో చర్చించి పనిచేయడం తమ కర్తవ్యంగా భావిస్తున్నామని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రాజం పాలెం లో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

**లగంగవరం, పెన్ పవర్, జనవరి 6:**మండలంలోని ఆముదాల బంధ పంచాయతీ పరిధిలో గల రాజంపాలెంలో మంగళవారం రాజముద్ర తో గల పట్టాదార్ పాస్ పుస్తకాలను తాహసిల్దార్ సిహెచ్. శ్రీనివాస్ పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పాసుబుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పండా ఆదినారాయణ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు, వీఆర్వో వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గతంలో ఎన్నడూ లేని విధంగా 109 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ..

* ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 6:**అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు భరోసా కల్పించే విధంగా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వగృహం వద్ద 109 మంది బాధితులకు రూ. 83.04 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు ఎల్ ఓ సీ పత్రాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో ఒక్కరోజులోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 109 మందికి ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు. పేదరికం అనారోగ్యం రెండూ కలిసివస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అలాంటి సమయంలో ప్రభుత్వం తమ వెంటే ఉందన్న భరోసా అందజేసేదే ముఖ్యమంత్రి సహాయనిధి అని పేర్కొన్నారు.సంపూర్ణ ఆరోగ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, ముక్కా రాంబాబు,యర్రంశెట్టి పొలారావు, అడ్డాల శ్రీను, కిమిడి శ్రీరాం,నతిపం దొరబాబు, బత్తుల గోపాలకృష్ణ, మరియు జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్..



* కోరుకొండ ఎస్ ఐ శ్రీనివాస్..

**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 6:** ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్ కొరుకొండ పరిధిలో దోసకాయలపల్లి గ్రామ అవుట్స్కర్ట్స్ ప్రాంతంలో మామిడి చెట్టు నీడలో ఉన్న ఓపెన్ ప్లేస్‌లో అక్రమంగా జూదం ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో కొరుకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా దాడి నిర్వహించారు.

ఈ దాడిలో మొత్తం ఆరుగురు నిందితులను పట్టుకొని వారి వద్ద నుండి రూ. 2,560 నగదుతో పాటు జూదానికి ఉపయోగించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి 9(×) ఏపీ గేమింగ్ యాక్ట్ ప్రకారం కొరుకొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయబడింది.

అక్రమ జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎలాంటి అక్రమ కార్యకలాపాలను సహించబోమని కొరుకొండ పోలీసులు హెచ్చరించారు.

## ప్రతి జాబ్ కార్డు కుటుంబానికి 125 రోజుల ఉపాధి కల్పించాలి

ఉపాధి పనుల ఏపిడి టి. శ్రీనివాస్ విశ్వనాథ్ ఆదేశాలు



**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 6 :**జిల్లాలో వికసిత్ భారత్ రోజ్‌గార్ మరియు ఆజీవిక మిషన్ (గ్రామీణ) (విబిజి రాం జీ) చట్టం2025 అమలులో భాగంగా ఉపాధి కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 125 రోజుల ఉపాధి పనులు కల్పించాలని ఉపాధి పనుల ఏపిడి టి. శ్రీనివాస్ విశ్వనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో వికసిత్ భారత్ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ (గ్రామీణ) అమలుపై 11 మండలాలకు చెందిన ఉపాధి ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, జూనియర్ ఇంజనీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి శ్రీనివాస్ విశ్వనాథ్‌తో పాటు ఏపీఓలు సురేష్, రాఘవ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి జాబ్ కార్డు కుటుంబానికి వంద రోజుల నుండి 125 రోజుల వరకు ఉపాధి కల్పించాల్సి ఉందన్నారు. అలాగే ప్రతి గ్రామంలో ఉపాధి పనుల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి గ్రామసభల ద్వారా తీర్మానాలు చేయించి, అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను యుక్తధార వెబ్‌సైట్‌లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉపాధి పనుల పారదర్శక అమలుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఓలు ప్రకాష్, రెడ్డి బాబు, శ్రీనివాస్, సత్యనారాయణ, అరవాలు, సాయిబాబా, రాఘవయ్యతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు, జూనియర్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# చొక్కనపల్లి,రహదారులను మరమత్తులు చేయండి

* వై.సి.పి.పార్టీ మండల యువనాయకులు గ్రామస్థులు

**వి.ఆర్.పురం పెన్.పవర్.జనవరి.6:**మండలంలోని శ్రీరామగిరి,చొక్కనపల్లి,రహదారి మధ్యమార్గంలో రహదారిపై రాళ్లు,గుంతలు,గుంతలు, గాఏర్పడంతో వాహనదారులు ప్రమాదాలకుగురి అవు తూ నానా ఇబ్బందులు పడుతున్నారని,వై.సి.పి.పార్టీ మండల యువనాయకులు సోడిచిరంజీవి,ఆవేదన వ్యక్తం చేశారు.పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు భూమికుభూమి ఇచ్చి, ఆర్.అండ్. ఆర్.ప్యాకేజీ ఇవ్వని వారికి ఆర్.అండ్. ఆర్.ప్యాకేజీ ఇచ్చి,మాచొక్కనపల్లి గ్రామాన్ని పునరా వాస కాలనీలకు తరలించండి.అంటూ వై.సి.పి.పార్టీ మండల యువనాయకులు గ్రామస్థులు సంబందిత అధికారులను కోరారు.నిర్వాసితులను తరలించ లేని పక్షంలో రహదారులు మరమత్తులు చేయండి.లేకపో తే ఉపాధిహామీ పథకం ద్వారా రహదారులు వేయండి అంటూ వై.సి.పి.పార్టీ మండల యువనాయకులు సో డి చిరంజీవి గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:editorpenpower @gmail.com

# గోపాలపురంలో పార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 6.**మండలంలోని పెద్దగూడెంలో బుధవారం పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏలూరు ఆశ్రమ ఆసుపత్రి వైద్య బృందంఆధ్వర్యంలో స్థానిక ఎలిమెంటరీ పాఠశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో ఈ శిబిరం నిర్వహించనున్నామన్నారు. ఈ శిబిరంలో స్త్రీల, చిన్నపిల్లల, ఎముకల విభాగాలకు చెందిన వైద్యులతో పాటు జనరల్, నేత్ర, దంత వైద్యులు పాల్గొంటారు. రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారు. అవసరమైన వారికి వైద్యుల సలహా మేరకు రక్త, బిపి పరీక్షలతో పాటు ఈసీజీ, ఎక్స్ రే, స్కానింగ్ వంటివి సైతం ఉచితంగా చేపట్టనున్నామని సంస్థ సభ్యులు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించనున్నామన్నారు. అవసరం అన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరాన్ని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత ప్రారంభించనున్నారని సంస్థ సభ్యులు దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు, చింతలపూడి భాస్కరరావు, ఇంజమూరి సుబ్బారావు, రేవుల గడ్డ భాస్కరరావు, ఎం కొండలరావు, గుమ్మడి నాగేశ్వరరావు, బొంత శ్రీరాములు తదితరులు తెలిపారు.

## రబ్బరు సాగుపై గిరిజన రైతులకు అవగాహన



**వై రామవరం, పెన్ పవర్, జనవరి7 :** నీతి అయోగ్ అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం లో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ హార్టీ కల్చర్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.

మంగళవారం గుర్తేడు మండలం కానివాడ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ట్రైబల్ సబ్ ప్లేన్ పథకం కింద కానివాడ గ్రామానికి చెందిన 50 మంది రబ్బర్ రైతులకు రబ్బర్ సాగుకు సంబంధించిన ఇన్పుట్స్ ( జాబంగి, కప్స్, టెంప్లేట్ ట్రేలు ) మొదలగున్నాయి పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రబ్బరు సాగు విధానాలు రబ్బరు సాగు విధానాలు సంరక్షణ చర్యలు దిగుబడి పెంపుపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ కే. రాజేంద్రప్రసాద్, డాక్టర్ ప్రవీణ్, పి హెచ్ ఓ దేవదానం, నీతి అయోగ్ ఏబీఎఫ్ లవన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నూకరాజు, ఎంపీఈవో శోభన్ బాబు, కానివాడ సర్పంచ్ శిల్పారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వంలో వైద్య అందక ఇబ్బంది పడుతున్న కుటుంబానికి..

- బత్తుల బలరామకృష్ణ ఐదు లక్షల రూపాయలు తో వైద్యం..




**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 6:** గత ప్రభుత్వంలో గాదరాడ గ్రామానికి చెందిన వ్యక్తికి వైద్యం అందక ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఐదు లక్షల రూపాయలతో బత్తుల బలరామకృష్ణ సొంత డబ్బులతో వైద్యం చేయించారని ఎఎంసి డైరెక్టర్ యర్రంశెట్టి పోలారావు తెలియజేశారు. ఈ సందర్భంగా గాదరాడ గ్రామంలో ఎమ్మెల్యే నివాసం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ పోలరావు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరికి ఎలక్షన్ ముందు ఏదైతే హామీ ఇచ్చారో అదే విధంగా ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్, ఎల్ఓసి చెక్కులు ఎమ్మెల్యే బలరామకృష్ణ తీసుకురావడం ఆ చెక్కులను ఎమ్మెల్యే సతీమణి వెంకటలక్ష్మి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించడం జరుగుతుందని పోలారావు తెలియజేశారు.

## వైసీపీ పాలనలో జరిగిన తప్పులను సరిచేస్తున్న కూటమి ప్రభుత్వం- జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** రెవెన్యూ పరంగా రైతాంగం ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి, వైసిపి పాలనలో జరిగిన అవకతవకలను సరిచేయడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట మండలం వెంగయమ్మపురం గ్రామంలో రెవెన్యూ భూముల రీ సర్వే కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వైసిపి పాలనలో చేసిన తప్పులతో రెవెన్యూ పరమైన లక్షలాది సమస్యలు వెలుగులోకి రావడం జరిగిందన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. వైసీపీ పాలన వల్ల ప్రధానంగా రెవెన్యూ సమస్యలు అయితే చాలా సంక్లిష్టంగా మారాయన్నారు. సామాన్య ప్రజల రెవెన్యూ రికార్డులు అన్నీ తారు మారు అయిపోయి నేటికీ అనేక రకాల ఇబ్బందులు వెలుగులోకి వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం పాస్ బుక్ ల పంపిణీ పేరుతో, సర్వేల పేరుతో అనేక అవకతవకలు చేసిందన్నారు. ప్రజలకు తాత ముత్తాతల నుంచి వస్తున్న ఆస్తులపై హక్కును కాలదన్నేలా, రాజముద్రతో ఇవ్వవలసిన పట్టాదారు పాస్ పుస్తకాలను, ప్రజల కష్టార్జితాన్ని తన సొంత ఫోటోలతో, తన పార్టీ రంగులద్ది తప్పుల తడకలతో జగన్ ఏదో తన సొంత ఆస్తులు ఇచ్చినట్లు ప్రజలకు ఇచ్చారని విమర్శించారు. వాటిలో కూడా అనేక తప్పులు దొర్లాయని అన్నారు. భూమిపై రైతులకు హక్కులు కాలరాసేలాగ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, పైడిపాల సూరిబాబు, దేవరపల్లి మూర్తి, రాయి సాయి, వల్లపు అన్నవరం, అప్పన వీరబాబు, వెలిశెట్టి బుజ్జి, ఎమ్మార్వో రమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వెనిజులా దేశంపై అమెరికా సామ్రాజ్యవాద దాడులను ఖండించండి- కర్నాకుల

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 6:** ఐక్యరాజ్యసమితి నియమాలను, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ వెనిజులా దేశం అధ్యక్షులు మధురో అతని భార్యను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జగ్గంపేట రంగవల్లి నగర్ లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వీరాంజనేయులు మాట్లాడుతూ వెనిజులా దేశం అధ్యక్షులు మధురో మరియు అతని భార్యను అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తన సైన్యంతో దాడి చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం వెనిజులా దేశంలో ఉన్న చమురు, నిక్షేపాలను కొల్లగొట్టడానికి అమెరికా దురాక్రమణ చర్యలకు పూనుకుంటుందని ఇది దుర్మార్గమైన చర్యని విమర్శించారు. ఆ దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం అంటే ఆ దేశ సార్వభౌమ అధికారాన్ని దెబ్బతియ్యడమేనని దుయ్యబట్టారు. ప్రపంచంలో ఉన్న ప్రజాస్వామ్య దేశాలు అమెరికా దురాక్రమణ చర్యలను, దుర్నీతిని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు సోమరాజు, డాన్ శ్రీను, దుర్గమ్మ, దుర్గారావు తదితరులు నాయకత్వం వహించారు.




## ఓఎన్జిసి,గెయిల్ సంస్థలు కనీస భద్రతా ప్రమాణాలు పాటించాలి

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



**అల్లవరం,పెన్ పవర్, జనవరి 06:**ఓఎన్జిసి, గెయిల్ వంటి సంస్థలు కోనసీమ జిల్లాను అగ్నిగుండంగా మార్చి వేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ తెలియజేశారు.ఇటీవల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండ గ్రామంలో ఓ ఎన్ జి సి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వర్క్ ఓవర్ రిగ్,డీప్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతూ ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే.ఈ సంస్థ నాసిరకం మెటీరియల్ వాడుతూ, సరైన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై నిపుణుల కమిటీతో దర్యాప్తు చేయించి సరైన కారణాలు కనుగొని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోనసీమ జిల్లాలో ఓఎన్జిసి, గేయిల్ వంటి సంస్థలు వల్ల భూగర్భం నుండి చమురు నిల్వలు మరియు గ్యాస్ తీసి వేస్తున్నారు తప్ప, తీసిన దానికి సమాన రీతిలో వాటర్తో ఆ భాగాన్ని భర్తీ చేయడం లేదని,దీనిని ప్రభుత్వం మరియు ఓఎన్జిసి అధికారులు పట్టించుకోవడంలేదని దీనివల్ల కొన్ని సంవత్సరాలకు కోనసీమ జిల్లా మనుగడకే ప్రమాదం పొంచి ఉందని తెలియజేశారు. ఓఎన్జిసి గేల్ వంటి సంస్థలు బావులను ప్రైవేట్ వారికి అప్పగించడం వల్ల వారు పూర్వకాలపు పాత పైపులను మార్పు చేయకుండా, కేవలం లాబాపేక్షతో పాత పైపులస్థానంలో కొత్త వాటిని మార్చుకున్న తరాలుగా వాటిని కొనసాగించడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజల భద్రత ను పూర్తిగా గాలికి వదిలేసారని ఈ సందర్భంగా తెలియజేశారు. దీని కారణంగా కోనసీమ జిల్లాలో పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, రోడ్లు పాడైపోయినవి,భూగర్భ జలాలు పాడైపోయి తద్వారా ప్రజల అనారోగ్యం పాలవుతున్నారని దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని మరియు భద్రతను కాపాడాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తక్షణమే పునరావాసం పొందుతున్న బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, కొబ్బరి తోటలు పంట పొలాలు నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సరైన భద్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్న ఈ సంస్థలపై వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ప్రజా ఉద్యమం చేస్తామని తెలియజేశారు.

## మహిళా సంఘాల సభ్యులు వ్యాపార అభివృద్ధిపై దృష్టి సారించాలి.




**కిర్లంపూడి/ప్రత్తిపాడు, పెన్ పవర్, జనవరి 6:** మహిళా సంఘాల సభ్యులు వ్యాపార అభివృద్ధిపై దృష్టి సారించాలని డి ఆర్ డి ఎ,డి.పి.యం, భరత్, డిపిఎం హెచ్ డి రాయ్ అన్నారు. మండల కేంద్రమైన ప్రత్తిపాడు మండల మహిళా సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘాల సభ్యులకు వ్యాపార అభివృద్ధి ప్రణాళికపై మూడు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి డిపిఎం భరత్, రాయ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ, ఐబిఏపీఎం ఇందిరా, స్థానిక ఏపీఎం శ్రీనివాసరావు తుని, తాళ్ళరేవు,పెదపూడి, కోటనందూరు ఏపీఎంలు సిసిలు అకౌంటెంట్లు పాల్గొని గ్రామ సంఘాల సభ్యులకు వ్యాపార అభివృద్ధి ప్రణాళికపై మొదటి రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

# మడికిలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 06;**ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని మడికిలో మంగళవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు లబ్ధిదారులకు అందజేసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల యాజమాన్య హక్కులకు సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలపై రైతుల నుండి విమర్శలు వచ్చాయన్నారు. దీనిపై స్పందించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలిపినట్లు ఈ మేరకు ఆచరణలోకి తీసుకొని వచ్చి రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పట్టాదారు పాసు పుస్తకం మీద క్యూఆర్ కోడ్ ఉందని ఆ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే మీ భూమి లకేషన్ ఎక్కడ ఉందో తెలుస్తుందన్నారు. టెక్నాలజీని ఉపయోగించి డిజిటలైజేషన్ చేసి భూ యజమానుల హక్కులు పరిరక్షించడం జరిగిందన్నారు. ఈ



కార్యక్రమంలో కూటమి నేతలు దొండపాటి సుబ్బరాజు, కొత్తపల్లి నగేష్, ఈదర రమేష్, కొత్తపల్లి కష్ణ, చెల్లబోయిన శ్రీనివాస్, పంపన అంజిబాబు, చెల్లబోయిన నాగ చక్రవర్తి, చెల్లబోయిన వెంకట శివప్రసాద్, వీఆర్వోలు వెంకట్, వెంకటేశ్వరరావు, సుదర్శన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు.



-మండల వ్యవసాయశాఖ అధికారిణి నాగం సుధామాధురి.

**కిర్లంపూడి,పెన్ పవర్, జనవరి 6:**ఎరువుల డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి హెచ్చరించారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం వ్యవసాయ శాఖ ఉన్నత అధికారుల సూచనల మేరకు మంగళవారం కిర్లంపూడి మండలం ముక్కొల్లు, రామకృష్ణాపురం, సోమవారం గ్రామాల్లో ఉన్న ఎరువుల షాపులను నాగం సుధామాధురి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో భాగంగా యూరియా ఎరువులను ఎం.ఆర్.పి ధరలకు మాత్రమే విక్రయించాలన్నారు.

ఎవరైనా ఎక్కువ ధరలకు అమ్మినయెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుధామాధురి డీలర్లకు తెలియజేసారు.ఆయా షాపులలో ఉన్న భౌతిక నిల్వలను తనిఖి చేసి డీలర్ వద్ద ఉన్న ఎరువులు, పురుగుమందులుకి సంబంధించి ప్రస్తుతం స్టాక్ వాటి ధరలు వివరాలు రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డు నందు ప్రతి రోజు అప్డేట్ చేస్తూ ఉండాలని తెలిజేశారు. అదే విధంగా రైతు సోదరులు అందరూ కూడా ప్రభుత్వం పంపిణీ చేసిన యూరియా కార్డుల ద్వారానే యూరియా బస్తాలు కొనుగోలు చేయాలని,డీలర్ వద్ద కొనుగోలు చేసి వాటికి తప్పకుండా తగిన బిల్లులను తీసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## భవానీ ఐలాండ్‌లో మార్షల్ ఆర్ట్స్ వర్క్‌షాప్స్ క్రీడాకారులకు అరుదైన అవకాశం

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 6 :**

ఈ నెల 8 నుంచి 9 వరకు విజయవాడలోని భవానీ ఐలాండ్‌లో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఆవకాయి అమరావతి ఫెస్టివల్ ఆఫ్ సినిమా,కల్చర్ లిటరేచర్" కార్యక్రమంలో భాగంగా మార్షల్ ఆర్ట్స్ వర్క్‌షాప్స్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ సర్క్యులర్ ద్వారా తెలిపింది.ఈ వర్క్‌షాప్స్ జనవరి 9 మరియు 10,తేదీలలో నిర్వహించ బడనున్నాయి.తైక్వాండో, కరాటే, జూడో, ఉషు, కుంగ్ ఫూ తదితర మార్షల్ ఆర్ట్స్ విభాగాలకు చెందిన క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని అధికారులు వెల్లడించారు.అలాగే మార్షల్ ఆర్ట్స్‌లో నైపుణ్యం కలిగి క్రీడాకారులు, శిక్షణార్థులు మరియు విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారు కూడా ఈ వర్క్‌షాప్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు జనవరి 7, 2026 సాయంత్రం 4 గంటలలోపు స్థానిక జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, కాకినాడ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి వి.సతీష్ కుమార్ సూచించారు.

## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 06:** జగంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే ఆయన్ను తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాండం తొలుచు పురుగు నివారణకు నాట్లుకొసలు తుంచాలి




**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 06;**

వరి సాగులో కాండం తొలుచు పురుగు నివారణకు నాట్లుకొసలు తుంచి నాటాలని మండల వ్యవసాయ అధికారిని బి.మీనా రైతులకు సూచించారు. మండలంలోని చొప్పెల్ల, నర్సిపూడి లలోని పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆమె ఆధ్వర్యంలో మంగళవారం రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో మొత్తం 10,500 ఎకరాలు రబీ పంటలకు గాను 6,500 ఎకరాలు నేరుగా వెదజల్లే విధానం ద్వారా పూర్తి చేశారన్నారు. మిగతా పొలం నాట్లు వేసే దశలో ఉన్నదని, నాట్లు వేసేటప్పుడు ప్రతి రైతు కూడా నారు కొసలు తుంచి నాటవలసిందిగా రైతులకు తెలియజేశారు. ఈ కొసలు తుంచడం వలన కాండం తొలిచూ పురుగు గుడ్లు ఆకు వెనకాల పెట్టడం వలన ఆ గుడ్లను నివారించడం వలన కాండం తొలిచూ పురుగును నివారించవచ్చు అని రైతులకు క్లుప్తంగా వివరించారు. దమ్ము చేసుకునేటప్పుడు రైతులందరూ చివరి దమ్ములో సూపర్ లేదా ముడి జింకు వేసుకొని దమ్ము చేసుకున్నట్లయితే దిగుబడి వస్తుందన్నారు. అదేవిధంగా వెదజల్లే విధానములో ముందుగా కలుపు నివారణ కోసం మందు స్ప్రే చేయవలసిందిగా రైతులందరికీ క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విఏఏ లు వి.సరోజ, పి.సతీష్ చంద్ర, రైతులు పాల్గొన్నారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టు క్రెడిట్ దోపిడీకి కూటమి యత్నం

- ఎయిర్‌పోర్టు నుంచి రోడ్ కనెక్టివిటీ ఏది?
- కేంద్ర మంత్రి సమాధానం చెప్పాలి
- వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కెకె రాజు తీవ్ర విమర్శలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మా ణానికి సంబంధించిన పూర్తి క్రెడిట్ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని, అయి తే ఆ క్రెడిట్‌ను నిస్సిగ్గుగా సీఎం చంద్రబాబు నా యుడు, కూటమి నేతలు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్య క్షుడు కెకె రాజు మండిపడ్డారు.విశాఖలోని వైయ స్సార్‌సీపీ నగర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కెకె రాజు మాట్లాడారు. భూసేకరణ నుంచి అనుమతులు, ఒప్పందాలు, నిర్మాణ పనుల వరకు ఎయిర్‌పో ర్టుకు సంబంధించిన అత్యధిక శాతం పనులు జగన్ హయాంలోనే పూర్తయ్యాయని ఆయన స్పష్టం చేశారు.

జగన్ చొరవతోనే భోగాపురం ఎయిర్‌పోర్టు ముందుకు

2019లో సీఎం బాధ్యతలు చేపట్టిన వెంటనే జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధిపై స్పష్ట మైన దృష్టితో ముందుకెళ్లారని కెకె రాజు గుర్తు చేశారు. 2020లో ఎయిర్‌పోర్టు నిర్మాణ ఒప్పం దాలు, 2021లో భూసేకరణ ప్రారంభం, 2022 లో అవసరమైన అనుమతులు, 2023 జనవరి లో భూసేకరణ పూర్తి చేసి, అదే ఏడాది మే 3న పనులు ప్రారంభించారని తెలిపారు. 2026 జూన్ నాటికి ఎయిర్‌పోర్టు పూర్తవుతుందని అప్పుడే స్పష్టమైన టైమ్ ఫ్రేమ్ ప్రకటించారని చెప్పారు.

70 మీటర్ల వెడల్పు రోడ్డుకు మాస్ట ర్ ప్లాన్ సిద్ధం విశాఖ నగరం నుంచి భోగా పురం ఎయిర్‌పోర్టు వరకు 70 మీటర్ల వెడల్పు తో ప్రధాన రహదారి నిర్మాణానికి జగన్‌గారి హయాంలోనే సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందిం చారని కెకె రాజు వెల్లడించారు. అయితే అధికా రంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఆ కీలక రహదారి అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిం దని ఆరోపించారు.

ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు ఎలా వెళ్లాలి?

ప్రస్తుతం విశాఖ నుంచి భోగాపురం మధ్య ఒకే ఒక్క రహదారి ఉండటంతో ఆనందపురం జంక్షన్ వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవు తున్నాయని అన్నారు. 70 మీటర్ల వెడల్పు ప్రధాన రహదారికి సంబంధించిన డీపీఆర్, రోడ్ అలైన్‌మెంట్, అనుమతులు ఇప్పటివరకు సిద్ధం కాలేదని, అయినా కూటమి నేతలు అబద్ధాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని కెకె రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రి సమాధానం చెప్పాలి భోగాపురం ఎయి ర్‌పోర్టుకు పక్కా రోడ్ కనెక్టివిటీ లేకుండా ప్రయా ణికులు ఎలా వెళ్లాలని ప్రశ్నించిన కె.కె రాజు, దీనిపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో వైయస్సార్‌సీపీ విశాఖ తూ ర్పు నియోజకవర్గం నాయకులు మొల్లి అప్పా రావు, ఎస్ఈసీ సభ్యుడు బాణాల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అక్రిడేషన్ కమిటి సభ్యునిగా పళ్ళ బాబ్జీ



**అంబాజీపేట, పెన్ పవర్, జనవరి 6 :**డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జర్నలిస్టు అక్రిడేషన్ కమిటికి అంబాజీపేటకు చెందిన పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి) నియమితులయ్యారు.

ఏపి డబ్ల్యూ జేఎఫ్ (ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) యూనియన్ తరుపున అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా నియమితులైనట్లు ఆయన తెలిపారు. తాజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాను, మండల వార్త రిపోర్టర్ పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి) పనిచేస్తున్నారు. బాబ్జీ ని మండల పాత్రికేయులు, పలువురు నాయకులు అభినందించారు.

## స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చెత్త రహిత గ్రామం.




**రౌతులపూడి పెన్ పవర్, జనవరి 6.**ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత గ్రామ పంచాయతీల అంశంపై, అలాగే ఉపాధి హామీ చట్టానికి పేరుమార్పు చేస్తూ వికసిత భారత్ రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ (గ్రామీణ) గా నూతన చట్టం అమలు అంశాలపై అవగాహను మండల వ్యాప్తంగా సోమవారం ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో ప్రత్యేకత సంతరించుకుంది. రౌతులపూడి మండలం ఎ మల్లవరం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన గ్రామసభలో స్మశాన వాటికలో ఉన్న చెత్తను తొలగించి, గ్రామ స్వచ్ఛతను కాపాడాలని తెలుగు యువత నాయకులు గవిరెడ్డి గురునాథ్ పంచాయతీ కార్యదర్శి నాగ కిరణ్ ను సభా ముఖంగా కోరారు. స్పందించిన ఆయన మంగళవారం ఉదయము గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో జెసిబి ద్వారా చెత్తను తొలగించి, గ్రామ స్వచ్ఛతను తన వంతు బాధ్యతగా నిర్వహించిన కార్యదర్శి నాగ కిరణ్ ను గ్రామ వాసులు అందరూ హర్షించారు.

## తిమ్మాపురంలో రైతు పాస్ పుస్తకాలు పంపిణీ



**పద్మనాభం.పెన్ పవర్, జనవరి 06 :**పద్మనాభం. మండలంలోని విలాస్ ఖాన్ పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తిమ్మాపురం గ్రామంలో మంగళవారం మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా స్థానిక తాసిల్దార్ కే ఆనందరావు ఆధ్వర్యంలో ఈ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో 249 మంది రైతులకు చెంది న వారి యొక్క భూమి వివరాలత ఆ రాష్ట్ర ప్రభుత్వం రాజముద్ర వేసి రైతు పాసుబుక్కుల ను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీహెచ్‌లో సహాయక సాధారణ ప్రసవాలపై ప్రత్యేక శిక్షణ



- శస్త్రచికిత్స లేకుండా సురక్షిత ప్రసవాలే లక్ష్యం
- ఆంధ్ర మెడికల్ కాలేజీలో విజయవంతంగా శిక్షణా శిబిరం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**ప్రసవ వేదనలో ఉన్న గర్భిణీ మహిళలకు శస్త్రచికిత్స అవసరం లేకుండా సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యుల నైపుణ్యా న్ని పెంపొందించేందుకు, కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్), ఆంధ్ర మెడికల్ కాలేజీలో సహాయక సాధారణ ప్రసవాలపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమా న్ని విజయవంతంగా నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (ఆరోగ్యంకుటుం బ సంక్షేమ శాఖ కమిషనర్) ఆధ్వర్యంలో, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ మరియు ఐక్యరాజ్యస మితి బాలల నిధి సంస్థ సహకారంతో ఈ శిక్షణ ను ఆంధ్ర మెడికల్ కాలేజీ వీడియో సమావేశ మందిరంలో నిర్వహించారు. డిసెంబర్ 2024 నుంచి మూడు సంవత్సరాల పాటు అమలు చేస్తున్న సహాయక సాధారణ ప్రసవాల కార్యాచ రణ ప్రణాళికలో భాగంగా ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని అదనపు వైద్యమాతృ శిశు సంరక్షణ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, ఆంధ్ర మెడికల్ కాలేజీ ప్రిన్సి పాల్ డాక్టర్ సంధ్య, కేజీహెచ్ వైద్యాధికారి డాక్ట ర్ ఐ. వాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగదీశ్వరరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమేష్, ప్రసూతి మరియు గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ సౌమి ని సంయుక్తంగా ప్రారంభించారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్‌కు చెందిన ఇద్దరు సీనియర్ నిపుణు లు ఈ శిక్షణను పర్యవేక్షించారు. ప్రసవ సహా యక పరికరాలైన ఫోర్సెప్స్ బలవంతపు ప్రసవ పరికరం మరియు వాక్యూమ్ శోషణ పరికరం లను ఉపయోగించి సురక్షితంగా ప్రసవం చేయు విధానాలపై వైద్యులకు ప్రత్యక్ష ప్రాయోగిక శిక్షణ అందించారు. సాధారణ ప్రసవం మరియు సిజేరి యన్ శస్త్రచికిత్స మధ్య కీలకమైన సహాయక ప్రసవ ప్రక్రియపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.

ఈ శిక్షణా శిబిరంలో మొత్తం 57 మంది వైద్యు లు పాల్గొన్నారు. ఇందులో కేజీహెచ్ మరియు విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి 6 మంది సహాయ ప్రొఫెసర్లు, జిల్లా ఆసుపత్రుల నుంచి ఎంపికైన 41 మంది ప్రసూతి వైద్యులు, కేజీహెచ్‌కు చెందిన 20 మంది పీజీ వైద్య విద్యా ర్థులు ఉన్నారు.సహాయక సాధారణ ప్రసవాల ప్రక్రియలో వైద్యుల నైపుణ్యాన్ని పెంపొందిం చడం ద్వారా తల్లీబిడ్డల అనారోగ్య సమస్యలు మరియు మరణాల రేటును గణనీయంగా తగ్గిం చవచ్చని అధికారులు తెలిపారు.శిక్షణ ము గింపు సందర్భంగా తదుపరి కార్యాచరణపై అధికారులు స్పష్టతనిచ్చారు. వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన ప్రసవ సహాయక పరికరాల లభ్యతను తక్షణమే అంచనా వేసి లోపాలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే శిక్షణ పొందిన వైద్యులు తమ తమ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించే సహాయక ప్రస వాల తీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, అవస రమైన సాంకేతిక సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు.

## రెవెన్యూ సేవల్లో జవాబుదారీతనం పెంచాలి

- జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్
- భీమిలి తహశీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ, పీజీఆర్ఎస్ ఫిర్యాదుల సమీక్ష



**బిమిలి, పెన్ పవర్, జనవరి 06 :**రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రెవె న్యూ శాఖ సేవల్లో మరింత పారదర్శకత, జవా బుదారీతనం పెరగాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం భీమిలి తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భీమిలి మండలా నికి సంబంధించి గత ఆరు నెలలుగా పీజీఆర్ ఎస్‌లో నమోదైన ఫిర్యాదులను ఆయన సమీ క్షించారు. అలాగే తిరస్కరణకు గురైన మ్యూటే షన్ దరఖాస్తులను సూక్ష్మంగా పరిశీలించి, తిరస్కరణకు గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలకు సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపో ర్టులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను సహృదయంతో పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం స్పష్టమైన పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి ఫిర్యాదుకు నిర్ణీత గడువులో సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదే నని కలెక్టర్ గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్దేశాలు, ప్రజల ఆశయాలను అర్థం చేసుకొని పని చేయా లని సూచించారు.

ఈ తనిఖీలో భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, సర్వే శాఖ డిప్యూటీ డైరెక్టర్ రమణమూర్తి, ఏడీ వెంకటపతిరాజు, స్థానిక తహశీల్దార్ రామా రావుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నేత గొర్లె వీర వెంకట్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి6:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఆర్.వి. నగర్ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి 12:30 గంటలకు నిక్కుల సావిత్రి కి చెందిన ఇల్లు ప్రమాదవసత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది.సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ, “అగ్ని ప్రమాదంలో గృహాన్ని కోల్పోవడం అత్యంత బాధాకరంగా ఉంది. ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచి, తక్షణమే అవసరమైన సహాయం అందిస్తుంది” అందుకు అన్ని విధాలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో కోరాబు నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. బాధితులకు సహాయం అందించేందుకు గాను అధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు.

## మృతి చెందిన శేఖర్ కుటుంబాని కి వాసుపల్లి గణేష్ కుమార్ భరోసా



**పిల్లల చదువుకు ఆర్థిక సాయం కుటుంబానికి అండగా ఉంటానని హామీ**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 06 :**దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన మానవతా హృ దయాన్ని చాటుకున్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆయనకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభి స్తోంది.ఈ క్రమంలో 38వ వార్డు సీతారాం స్వా మి టెంపుల్ స్ట్రీట్‌లో నివసించే తామరపల్లి శేఖర్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని పరామర్శించిన వాసుపల్లి గణేష్ కుమార్ వారి దుఃఖానికి చలించిపోయారు. శేఖర్ పిల్లల చదువు నిమిత్తం తక్షణ సహాయం గా తన సొంత నిధుల నుంచి రూ 5,000ను శేఖర్ భార్య అనంతలక్ష్మికి అందజేశారు. భవి ష్యత్తులో కూడా ఆ కుటుంబానికి అండగా ఉం టానని భరోసా ఇచ్చారు.పదవులు లేకున్నా మంచి మనసుతో సేవ చేయవచ్చని వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి నిరూపించారు. ఎమ్మె ల్యేగా ఉన్న సమయంలో నియోజకవర్గ అభి వృద్ధికి నిరంతరం కృషి చేసిన ఆయన, ప్రస్తుతం కూడా ప్రజాసేవను కొనసాగిస్తూ నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వ్యక్తమవుతోంది.

ఈ కార్యక్రమంలో 38వ వార్డు అధ్యక్షుడు గురజాపు రవి, కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, చేపల బుడ్డి, కోసూరి కిరణ్, పట్నాల సతీష్, రమాదేవి, అన్మోల్, శ్యామ్, సందీప్, అనీష్, సాగర్, అప్పలరాజు, ప్రసాద్, మృత్యాంజయచారి, నాగబాబు, చేపల రాజు, 39వ వార్డు అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, సౌత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకుల శ్యామ్, చోడిపిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన పార్టీ నాయకులు.



**గుమ్మలక్ష్మీపురం, కురుపాం.జనవరి 06. పెన్ పవర్.**కురుపాం నియోజకవర్గ సీనియర్ జనసేన పార్టీ నాయకులు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ మేరకు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా గజపతినగరం పరిధిలో జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిశామని నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై ఆయనకు వివరించడం జరిగిందని అలాగే రాబోయే స్థానిక ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని మంత్రికు వివరించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు నేరేడుమిల్లి వంశీ,తాడేల శ్రీరామనాయుడు,దక్క చిన్న మరియు కోమటివిల్లి వెంకీ. పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి



**గాజువాక పెన్ పవర్, జనవరి 06**

పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనదారులకు వెళ్లేటప్పుడు ఇద్దరూ కూడా హెల్మెట్ ధరించాలని. రోడ్డు ప్రమాదాలు జరిగినట్లయితే హెల్మెట్ మీ శిరస్సుకు రక్షణ కవచంలా పని చేస్తుందని ట్రాఫిక్ సీఐ హుస్సేన్ అన్నారు. షీలానగర్, ఓల్డ్ గాజువాక జంక్షన్ లో తనిఖీలు నిర్వహించారు . ఎస్సై సాంతరం, ఎస్సైరాధాకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఆయర్ జీవ సంస్థ ఆధ్వర్యంలో మెడికోవర్ వారి సహకారంతో

**విశాఖ పెన్ పవర్** రవికవత మండలం, మేడివాడ గ్రామంలో మెగా మెడికల్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించాము.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాంత్ కుమార్ కొరగా గారు పాల్గొని తమ సహకారాన్ని అందించారు. గ్రామానికి చెందిన మొత్తం 101 మంది ప్రజలకు ఈసిజి, బిపి , షుగర్, పాప్‌స్మియర్ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేయడం జరిగింది.

అలాగే స్ఫూర్తి హెల్త్ ఎడ్యుకేషన్ వారి తరపున కంటి పరీక్షల్లో అవసరమైన వారికి కళ్లద్దాలు ( ఐగ్లాసెస్) కూడా పంపిణీ చేయబడినవి.

ఈ సందర్భంగా ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని, మంచి ఆరోగ్యపు అలవాట్లు అలవర్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళల్లో వచ్చే క్యాన్సర్‌పై అవగాహన, నివారణ చర్యలు మరియు అవసరమైన సూచనలను వివరించారు.

ఈ మెగా మెడికల్ క్యాంప్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ ప్రసాంత్ కుమార్ మాట్లాడుతూ, మెడికోవర్ వారి సహకారంతో ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి ఈ మెడికల్ క్యాంప్‌ను నిర్వహించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్యాంప్ ద్వారా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని, ఈ కార్యక్రమం గ్రామ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని తెలిపారు.




ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరుతూ, ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ క్యాంప్‌ను విజయవంతం చేసిన మెడికోవర్ వైద్య సిబ్బందికి మరియు సహకరించిన అందరికీ ఆయన తన ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి , విశాఖపట్నం వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాంత్ కుమార్ కొరగా, మెడికోవర్ వైద్య సిబ్బంది, స్ఫూర్తి ఫౌండేషన్‌కు చెందిన రవికుమార్ తదితరులు పాల్గొని, అందరి సహకారంతో ఈ మెగా మెడికల్ క్యాంప్‌ను 101 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ దిగ్విజయంగా పూర్తి చేశారు.